RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




06 డిసెంబర్ 2024 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:159

## హైదరాబాద్ కలెక్టరేట్ లో 2 BHK పట్టాల పంపిణీ కార్యక్రమం




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ముఖ్య అతిధులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,
కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ కార్పొరేటర్లు ,ఇతర ముఖ్య నేతలు..
81 కుటుంబాలకు డబుల్ బెడ్రూం పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
పొన్నం ప్రభాకర్ ,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి
గతంలో కమలానగర్ లో 44 కుటుంబాలకు డబుల్ బెడ్రూం పట్టాలు ఇస్తున్నాం
Lb నగర్ బస్తీ లో 37 మందికి డబుల్ బెడ్రూం ల పట్టాలు పంపిణీ
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇందిరమ్మ ఇల్ల పథకం ప్రారంభిస్తున్నం
లబ్ధిదారులకు తప్ప ఇతరులకు ఎవరికీ అవకాశం లేకుండా కఠినంగా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలి..



హైదరాబాద్ లో ఉన్న స్లమ్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య ను పెంచేలా ప్రభుత్వం తరుపున ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి .
హైదరాబాద్ కలెక్టరేట్ జీహెచ్ ఎంసీ కలిపి సమన్వయంతో అనేక సంస్కరణలు తీసుకుంటున్నాం .
మొన్ననే ముఖ్యమంత్రి గారు దాదాపు 9 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పథకాలతో శంఖు స్థాపన చేయడం జరిగింది
మీ అందరి ఆశీర్వాదంతో తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది
మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం
సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం .
ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుంది..

## ఈనెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 9 నుంచి నిర్వహించనున్నట్టుగవర్నర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.హైదరాబాద్ ప్రతినిధి, తెలంగాణ పలు అంశాలు ఈ సమావేశాల్లో చర్చించనున్నట్టు తెలుస్తోంది అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది ఈనెల 9న జరిగే బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.సంక్రాంతి తరువాత రైతు భరోసా వేస్తామని సీఎం ప్రకటించారు. అయితే, అందుకు సంబంధించిన విధివిధానాల రూపకల్పనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే పలు అంశాలతో కూడిన నివేదికను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఈ అంశాలను అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా. అర్హులైన రైతులకే దక్కేవిధంగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా తీసుకురానున్న ఆర్వోఆర్ చట్టంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కులగణన సర్వే ద్వారా వచ్చే గణాంకాలను అసెంబ్లీలో పెట్టి చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని సీఎం రేవంత్‌రెడ్డి వివిధ సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సభకు కేసీఆర్ వస్తారా? లేదా? అనేదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## మహిళా ను బలి తీసుకున్న పుష్ప-2

### హీరో అల్లు అర్జున్ రావడంతో సంధ్య 70ఎంఎం లో తొక్కిసలాట

సంఘటనలకు దారితీస్తున్నాయి.
ఈ సంఘటనకు టికెట్ రేట్లు ఎక్కువ పెంచి ఎక్కువ షోలకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా .చిన్న సినిమా థియేటర్ అయిన సంధ్య70ఎంఎం కు విచ్చేసిన హిరో



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**దిల్ సుఖ్ నగర్ కు చెందిన రేవతి (39) తన భర్త భాస్కర్ , ఇద్దరు పిల్లలు శ్రీ తేజ్ (9) , సన్వీక (7) కలిసి పుష్ప ప్రీమియర్ షో చూడటానికి ఆర్టీసీ రోడ్స్ లోని సంధ్య 70 ఎంఎంకు వెళ్ళారు.
అల్లు అర్జున్ సంధ్య థియేటర్ కు వచ్చిన సమయంలో అభిమానులు ఒక్కసారిగా థియేటర్ గేటు లోపలికి చొచ్చుకు వెళ్ళారు.
ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి, ఆమె కొడుకు శ్రీ తేజ లు అపస్మారక స్థితిలోకి వెళ్లారు.వెంటనే పోలీసులు విద్యానగర్ లోని దుర్గ భాయి దేశముఖ్ హాస్పిటల్ కు తరలించారు.
రేవతి అప్పటికే మృతి చెందగా, శ్రీ తేజ పరిస్థితి విషమంగా ఉండటంతో బాలుడిని బేగంపేట కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు.
రేవతి మృతదేహాన్ని దుర్గాబాయి దేశముఖ్ హాస్పిటల్ నుండి గాంధీ మార్చురీకి తరలించారు.
ఇలా ఎందుకు జరిగింది?. ఇరుకు ఇరుకు థియేటర్లు, ప్రేక్షకుల రద్దీ ఉన్నప్పుడు సినిమా హీరోలు రావడం. అభిమానుల ఉద్రేకాలు పెల్లుబికడం. పిల్లల, ఫ్యామిలీలతో తొలి రోజు సినిమాలకు వెళ్ళడం. వంటి కారణాలు ఇలాంటి అల్లు అర్జున్ బాధ్యత వహిస్తాడా సంధ్య థియేటర్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా ఇలాంటి పెద్ద సినిమాలకు హిరోలు వచ్చేటపుడు సంబంధిత పోలీస్ అధికారులకు సూచన చేస్తారా అనుమతి తీసుకుంటారా ఈ సంఘటనకు పోలీసులది భాధ్యతన. ఏదిఏమయినా అక్క డ జరిగిన లాఠీఛార్జ్‌కు బలి అయిన అభిమానులకు ప్రాణం పోయిన మహిళకు బాధ్యత ఎవరిది.ఈ సంఘటనను హైకోర్టు సుమోటాగా కేసు నమోదు చేయాలి అని ప్రజలు అంటున్నారు.సంధ్య 70ఎంఎం పై కేసు నమోదు చేసిన పోలీసులు

## సంవత్సరంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు....

**నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తాం..., ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు ప్రత్యేక కోటా..., గతంలోని ఇందిరమ్మ ఇళ్ల రుణాలు మాఫీ...**

**కేసీఆర్ పెద్దరికాన్ని నిలుపుకోవాలి.. ప్రతిపక్ష నేతగా సలహాలు ఇవ్వాలి.., చిన్న పిల్లల్లా వ్యవహరిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు తీరు మార్చుకోవాలి..**

**ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మాణం**

**తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ సహా ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం**

వార్తా 2 లో





ప్రజాబలం

06 డిసెంబర్ 2024 శుక్రవారం

# అదానీ సేవలో ఆ ముగ్గురు

ఒప్పందం ప్రకారం 3,000 మె.వా అదానీ సౌర విద్యుత్ సరఫరాను సెకి గత సెప్టెంబరులో ప్రారంభించాలి. అయితే, అది వాయిదా పడింది. వచ్చే జనవరి నుంచి సరఫరా ప్రారంభమవుతుందని సెకి తెలిపింది. ఆ విద్యుత్ సరఫరా జరగాలంటే, అదానీ ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభించాలి. ప్రసారం చేసేందుకు పిజిసిఐఎల్ (పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)తో అవసరమైన ప్రసార సామర్థ్యం కోసం కాంట్రాక్టు చేసుకోవాలి. రాష్ట్రంలో పంపిణీకి అవసరమైన సబ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలి. వీటిలో ఏది జరగకపోయినా సరఫరా చేయటానికి వీలుండదు. అదానీ ప్రాజెక్టు వాణిజ్యపరంగా ఉత్పత్తిని ప్రారంభించే తేదీ (సిఒడి) నుండి లభ్యమయ్యే విద్యుత్‌ను తీసుకునేలా డిస్కాములు చూడాలని పవర్ సప్లై అగ్రిమెంట్ (పిఎస్ఎ–ఆర్టికల్ 3.1.1)లో పేర్కొన్నారు. అదేవిధంగా, డిస్కాములు సిఒడి నుండి రాష్ట్ర సరిహద్దుల్లో పిజిసిఐఎల్, ఎపి ట్రాన్స్‌కో అనుసంధానం ఉన్న చోటు నుండి రాష్ట్రంలోకి ఆ విద్యుత్ సరఫరా జరిగేట్లు చూడాలి. ఈ ఏర్పాట్లు ముందుగానే ప్రారంభించి, సిఒడి నాటికి పనిచేసేలా ఉండాలి. ఈ విద్యుత్ ప్రసారం, పంపిణీకి డిస్కాములు తాము చేయించాల్సిన ఏర్పాట్లు చేయించుకుంటే, అదానీ ప్రాజెక్టు సకాలంలో సిఒడి సాధించలేకపోతే, ఆ ఏర్పాట్లు ఆ ప్రాజెక్టు ఉత్పత్తి ప్రారంభించే వరకు నిరుపయోగంగా ఉంటాయి. అయినా, ప్రసార, పంపిణీకి కాంట్రాక్టు చేసిన మేరకు చార్జీలను డిస్కాములు చెల్లించాలి. అదేవిధంగా, అదానీ ప్రాజెక్టు అంగీకరించిన 28 శాతం కెపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సియుఎఫ్–ఉత్పత్తి సామర్థ్యం వినియోగం) కన్నా తక్కువగా ఉత్పత్తి చేసినా, ఉత్పత్తి తగ్గిన మేరకు ప్రసార, పంపిణీ సామర్థ్యాలలో ఉపయోగించుకోలేని సామర్థ్యానికి కూడా డిస్కాములు చార్జీలు చెల్లించుకోవాల్సి వస్తుంది. అందువల్ల, సిఒడి, ప్రసార, పంపిణీ సామర్థ్యాల లభ్యత ఒకేసారి జరగాలి. అదానీ ప్రాజెక్టు నిర్ణీత గడువులో సిఒడిని సాధించలేకపోతే, డిస్కాములకు జరిమానా చెల్లించాలని షరతు విధించలేదు. సెకికి, అదానీకి మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) నిబంధనల ప్రకారం సిఒడి సాధించేందుకు సెకి డిస్కాములకు తెలియజేస్తూ గడువును పొడిగించవచ్చునని పిఎస్ఎలో (ఆర్టికల్ 2.1.4) పేర్కొన్నారు. అంటే, అదానీ ప్రాజెక్టు సిఒడి సాధించే వరకు డిస్కాములు విద్యుత్ సరఫరా కోసం ఎదురు చూడాల్సిందే. నష్టపోవాల్సిందే. 7000 మె.వా. కొనుగోలుకు సెకితో చేసుకున్న ఒప్పందం రాష్ట్ర అవసరాలను తీర్చే విధంగా గాక, అదానీ నెలకొల్పే ప్రాజెక్టుల సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు వీలు కల్పించే రీతిలోనే ఉంది. కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) జారీ చేసిన జిఎన్ఎ రెగ్యులేషన్లు అమలులోకి వచ్చాక 100 శాతం ఐఎస్‌టిఎస్ చార్జీల మినహాయింపు సాధ్యం కాకపోవచ్చునని డిస్కాములు ఆందోళన చెందుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ఈ అంశాన్ని దక్షిణాది విద్యుత్ రెగ్యులేటర్ల వేదిక (ఎసిఆర్ఎఫ్) సమావేశంలో చర్చించి, దానిపై ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసినట్లు గత ఆగస్టు 13న ఎపిఈఆర్‌సి రాష్ట్ర ప్రభుత్వానికి, మూడు డిస్కాంలకు రాసిన లేఖలో పేర్కొంది. జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ) రెగ్యులేషన్ల ప్రకారం సాధ్యమయ్యే వాటిలో నూరు శాతం మినహాయింపు ఒకటని కమిటీ పేర్కొంది. అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలకు (ఐఎస్‌టిఎస్) నూరు శాతం మినహాయింపు పొందటానికి సెకి బాధ్యత తీసుకొనకపోతే, ఈ మినహాయింపు పొందేందుకు రాష్ట్ర గ్రామీణ వ్యవసాయ విద్యుత్ పంపిణీ కంపెనీ దరఖాస్తు చేసుకోవచ్చునని ఎపిఈఆర్‌సి (ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్) ఆ లేఖలో తనంత తాను సలహా ఇచ్చింది. పిఎస్ఎకి ఎపిఈఆర్‌సి గత ఏప్రిల్ 20న ఆమోదం తెలిపింది. జిఎన్ఎ రెగ్యులేషన్లు అంతకన్నా చాలా కాలం క్రితమే అమలులోకి వచ్చాయి. ఈ అంశాన్ని పరిశీలించకుండానే, మినహాయింపు పొందాల్సిన బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత లేకుండానే ఎపిఈఆర్‌సి పిఎస్ఎకి ఆమోదం తెలిపి, ఆ తరువాత నాలుగు నెలలకు ఇలా ఉచిత సలహా ఇచ్చింది. అన్ని అంశాలను, పిఎస్ఎను కూడా సమగ్రంగా పరిశీలించి పిపిఎలో, పిఎస్ఎలో సముచిత మార్పులు చేయించటంలో ప్రభుత్వ వైఫల్యంతో పాటు, నియంత్రణ కమిషన్‌గా ఎపిఈఆర్‌సి వైఫల్యం కూడా దీనితో స్పష్టమవుతున్నది. కమిషన్ సలహా చేతులు కాలాక ఆకులు పట్టుకోండనే రీతిలో ఉంది. సెకి టెండరులో ఎంపికైన ఉత్పత్తిదారుకు (అదానీ గ్రూపు) టెండరు వేసిన ఉత్పత్తి సామర్థ్యానికి సమానమైన అదనపు ఉత్పత్తి సామర్థ్యాలను కేటాయించేందుకు కేంద్ర నూతన, పునరుత్పత్తి ఇంధన మంత్రిత్వ శాఖ గ్రీన్ షూ ఆప్షన్ పేరుతో వీలు కల్పిస్తూ చాలా కాలం క్రితమే ప్రకటన చేసింది. దీనికి సంబంధించి అదానీ, సెకీ మధ్య పిపిఎలో ఎలాంటి నిబంధనలు పొందుపర్చారో, వాటి ప్రభావం డిస్కాంలపై ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. అదానీ ప్రాజెక్టు నుండి 7000 మె.వా సౌర విద్యుత్‌ను డిస్కాములకు అవసరమున్నా లేకపోయినా నిబంధనల ప్రకారం కొని తీరాల్సిందే. మిగులు ఉంటే దానిని మార్కెట్లో అమ్ముకోవచ్చునేది ఒక వాదన. మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ సూత్రం ప్రకారం అత్యధిక అస్థిర చార్జీలు ఉన్న థర్మల్ విద్యుత్ మిగులుగా తేలుతుంది. సౌర విద్యుత్‌ను మిగులు విద్యుత్‌గా చూపి మార్కెట్లో అమ్ముకొనేందుకు ఆ సూత్రం ప్రకారం వీలుండదు. గ్రామీణ వ్యవసాయ విద్యుత్ పంపిణీ కంపెనీ ద్వారా 7000 మె.వా విద్యుత్‌ను పంపిణీ చేస్తే, రాష్ట్రంలో వ్యవసాయ అవసరాలకు అది సరిపోవచ్చు. అలాంటి ఏర్పాటు వల్ల తలెత్తే ఇబ్బందులు, ప్రస్తుతమున్న మూడు డిస్కాములకు, వాటి వినియోగదారులకు వాటిల్లే నష్టాలను గతంలోనే వివరించాము. ఎపిఈఆర్‌సి పునరుత్పత్తి విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్‌పిపిఒ) ఉత్తర్వు కింద నిర్దేశించిన కనీస లక్ష్యానికి మించి సౌర విద్యుత్ వంటి ఆర్ఇని డిస్కాము కొనుగోలు చేస్తే, అదనంగా కొనుగోలు చేసిన విద్యుత్‌కు పునరుత్పత్తి ఇంధన సర్టిఫికెట్లను (ఆర్ఇసి) పొంది, అమ్ముకోవచ్చు. ఆ సరిఫికెట్ల అమ్మకానికి ఉన్న పరిమితులకు తోడు, అలా అమ్ముకొనటం వల్ల వచ్చే ఆదాయం అదానీ సౌర విద్యుత్ వల్ల వాటిల్లే భారీ నష్టాన్ని సర్దుబాటు చేసుకొనేందుకు ఏ మూలకూ చాలదు. పైగా, సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయటం రాష్ట్రంలో అవసరాలను తీర్చడానికి తప్ప ఆర్ఇసి సర్టిఫికెట్ల కోసం కాదు. ఆర్‌పిపిఒ కింద డిస్కాములు, ఇతరులు వాటి విద్యుత్ వినియోగంలో కొనాల్సిన కనీస ఆర్ఇని నిర్దేశిస్తూ, ఎనర్జీ కన్సర్వేషన్ చట్టం కింద గతేడాది అక్టోబరు 20న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దాని ప్రకారం వివిధ రకాల ఆర్ఇ ని 2024–25లో 29.92 శాతం మేరకు, తరువాత ప్రతి ఏటా ఆ శాతాన్ని పెంచుతూ 2029–30లో 43.33 శాతం మేరకు కొనాలని నిర్దేశించింది. ఎపిఈఆర్‌సి నిర్దేశించిన అధిక శాతాల కన్నా ఇవి ఇంకా చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇవి మార్గదర్శకాలు మాత్రమే. అయితే, కమిషన్ నిర్ణయించిన, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొన్న వాటిలో ఏది ఎక్కువగా ఉంటే ఆ శాతం మేరకు ఆర్ఇ ని డిస్కాంలు కొనాలని ఎపిఈఆర్‌సి ఏకపక్షంగా ఆదేశించింది. ఈ అంశం ప్రస్తావన కూడా లేని రెండు పిటిషన్‌లలో ఇచ్చిన ఉత్తర్వులలో ఎపిఈఆర్‌సి అలా ఆదేశించింది. ఆర్‌పిపిఒ కింద కనీస లక్ష్యాలను నిర్ణయించే ముందు, కమిషన్ తన ప్రతిపాదనలకు ప్రకటించి, ఆసక్తి గలవారి నుండి అభ్యంతరాలను, సూచనలను ఆహ్వానించి, బహిరంగ విచారణలు జరిపి, ఉత్తర్వులు జారీ చేయటం గత నుండి జరుగుతున్నది. దానికి విరుద్ధంగా, అప్రజాస్వామికంగా, అనవసరంగా అధిక ఆర్ఇ కొనుగోలు వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిని, వాటిల్లే భారీ నష్టాలను పట్టించుకోకుండా ఎపిఈఆర్‌సి ఈ ఆదేశాలు జారీ చేసింది. అదానీ నుండి సెకి ద్వారా 7000 మె.వా సౌర విద్యుత్ కొనుగోలుకు తానిచ్చిన అనుచిత ఆమోదాన్ని సమర్థించుకునేందుకు ఎపిఇఆర్‌సి ఇలా మళ్ళీ అనుచిత ఆదేశాలనిచ్చింది.

ఇన్ని అవకతవకలతో, ముడుపుల చెల్లింపుల అభియోగాలతో కూడుకున్న ఈ అక్రమ వ్యవహారంపై విచారణలు జరిపించి, తగు చర్యలు తీసుకోవాలని పార్లమెంటు లోపల, బయట రాజకీయ పార్టీలు, పలువురు మేధావులు పదేపదే డిమాండు చేస్తున్నారు. విచారణ జరిపించేందుకు అనేక అవకాశాలున్నాయి. కాని ఇందులో విచారించాల్సిందేమీ లేదన్నట్లుగా మోదాని ప్రభుత్వం యథావిధిగా మొండిబండగా వ్యవహరిస్తున్నది. ఈ వ్యవహారంలో అదానీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య సంబంధం లేదని బుకాయించటంతో పాటు, ఈ ఒప్పందం చేసుకున్నందుకు తనకు శాలువా కప్పాలని జగన్ అంటున్నారు.

# సంవత్సరంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు....

**నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తాం..., ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు ప్రత్యేక కోటా..., గతంలోని ఇందిరమ్మ ఇళ్ల రుణాలు మాఫీ...**

**కేసీఆర్ పెద్దరికాన్ని నిలుపుకోవాలి.. ప్రతిపక్ష నేతగా సలహాలు ఇవ్వాలి.., చిన్న పిల్లల్లా వ్యవహరిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు తీరు మార్చుకోవాలి..**

**ఇందిరమ్మ ఇళ్ల యాప్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మాణం**

**తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ సహా ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం**

హైదరాబాద్: ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికి రూ.5 లక్షలు ఇస్తున్నామని.. దేశంలో ఇంత మొత్తం కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మ గౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు. ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలని, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇళ్లు నిర్మించి ఇచ్చారని సీఎం తెలిపారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని సీఎం అన్నారు. కూడు.. గూడు.. గుడ్డ... నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని, ఇళ్ల నిర్మాణం చేపట్టారని సీఎం తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు కేటాయిస్తే.. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ.1.25 లక్షలకు చేరిందని... పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా.. గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ.5 లక్షలు అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేస్తామని, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇళ్లు కేటాయించారని, ఆ తర్వాత వారికి ఇళ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు... ఆదిలాబాద్‌లోని గోండులు... భద్రాచలంలోని కోయలు.. ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో.. తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదని, అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్‌లు నిర్మిస్తామని.. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు...

**కాంగ్రెస్ ప్రభుత్వానివి 25 లక్షల ఇళ్లు.. బీఆర్ఎస్‌కు 65 వేల ఇళ్లు...**

2004 నుంచి 2014 వరకు పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను పిట్ట గూళ్లని.. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో కేవలం లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రారంభించి 65 వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేశారని సీఎం విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇళ్ల పూర్తికి తాము రూ.195 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదని... కానీ ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్నినిర్మించుకున్నారని, గజ్వేల్, జన్వాడల్లో ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్ది భూమి కేటాయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేదని, ఆయన చెప్పినట్లు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదని.. కానీ కాలనీకో బెల్టు షాపు పెట్టారని సీఎం విమర్శించారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమల్లో లోపాలు ఉంటే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుందని, పేదవాళ్లకు అన్యాయం జరుగుతుందనే ఆలోచనతోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సైతం వినియోగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పునాది స్థాయి నుంచి స్లాబు స్థాయి వరకు ప్రతి దశలోనూ సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించడమే కాకుండా శాఖకు పూర్తి స్థాయి సిబ్బందిని ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

**కేసీఆర్ ఆలోచనా విధానంలో మార్పు రావాలి....**

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్ర ఖజానాను కేసీఆర్‌కు అప్పగిస్తే.. పదేళ్ల పాలనా కాలం తర్వాత ఆయన రూ.7 లక్షల కోట్ల అప్పుతో తమకు అప్పగించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనా కాలంలో చేసిన అప్పులు.. తప్పులు సరి చేయడానికి తమకు సమయం పడుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పని చేసిన కేసీఆర్ తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారని.. నాడు ఆ మంచి సంప్రదాయం ఉందని.. దానిని కొనసాగించాలని సీఎం సూచించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న హరీశ్ రావు ఆయను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారని... కాంగ్రెస్‌లో చేరేందుకే హరీశ్‌రావు కలిశారనే విమర్శలు నాడు వచ్చాయని సీఎం అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రాజశేఖర్ రెడ్డిని కలిశానని హరీశ్ చెప్పారని.. ఇప్పుడు అలానే కలిసి సమస్యలు విన్నవించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్నప్పుడే రాజశేఖర్‌రెడ్డిని హరీశ్‌రావు కలిశారని.. మరి ఇప్పుడేమైందని సీఎం ప్రశ్నించారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంత్రులను కలిసి కొడంగల్ నియోజకవర్గానికి రూ.వందల కోట్లు తీసుకెళ్లానని సీఎం తెలిపారు. పాలక, ప్రతిపక్షాలు కలవకుండా చేసింది కేసీఆరేనని, శత్రు దేశ సైనికుల్లా రెండు పక్షాలను కేసీఆర్ మార్చివేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్‌లో మానసిక పరివర్తన రావాలని సీఎం అన్నారు. తమిళనాడులో రాజకీయ వైరుధ్యాలు ఎంతగా ఉన్నా ఆ రాష్ట్ర అంశాల విషయంలో పార్టీలకు అతీతంగా వారంతా ఏకమవుతారని.. ఇక్కడ అలానే కావాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై రాష్ట్రంలో 17 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులకు సూచనలు ఇచ్చేందుకు కలిసి రావాలని కేసీఆర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

**ఆటబొమ్మలు విరగ్గొట్టే పిల్లల్లా...**

కేసీఆర్ పదేళ్ల పాలన కాలంలో చేసిన అప్పులకు రూ.6,500 కోట్లు నెలకు వడ్డీ కడుతున్నామని.. రాష్ట్రంలో ఉద్యోగుల జీతభత్యాలకు ఎంత ఖర్చవుతుందో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ అంత అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఆరు నెలలు లోక్‌సభ ఎన్నికల కోడ్‌తోనే సరిపోయిందని.. కేవలం అయిదు నెలల కాలమే తాము పాలనపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ అయిదు నెలల కాలంలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చామని సీఎం తెలిపారు. తాము అభివృద్ధి.. సంక్షేమం రెండింటిన సమతూకం చేసుకుంటూ ముందుకు పోతుంటే చిన్న పిల్లల్లా కేటీఆర్, హరీశ్ రావు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ వాళ్లు చేయలేనిది తాము ఏడాది కాలంలోనే చేస్తుంటే.. హోం వర్క్ చేయని పిల్లలు హోం వర్క్ చేసిన పిల్లాడి నోట్సు చింపివేసినట్లు.. పక్కన వాడి చేతిలో ఆట బొమ్మలు విరగొట్టే చిన్న పిల్లల్లా ఆ ఇద్దరు (హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి) ప్రవర్తిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. మనం చేయలేని పని వాళ్లు చేస్తున్నందున.. చూస్తూ ఉండాలని వారిద్దరికి హితవు చెప్పాలని కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు మారీచ సుబాహుల్లా, రాహు కేతువుల్లా వారు అడ్డుపడుతున్నారని సీఎం మండిపడ్డారు. తమకు భేషజాలు లేవని వయసులో, అనుభవంలో కేసీఆర్ పెద్ద వారని, ఆయన పెద్దరికాన్ని నిలుపుకోవాలని, తప్పులు చేస్తున్న తమ పిల్లలకు బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శాసన సభలో పాలక పక్షానికి ఎంత ప్రాధాన్యత ఉందో ప్రతిపక్షానికి అంతే ప్రాధాన్యత ఉందని సీఎం అన్నారు.. కేసీఆర్ సభకు వచ్చి తాము పాటించే విధానల్లో ఏవైనా లోపాలుంటే తెలియజేయాలని సీఎం సూచించారు.

**కేసీఆర్.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆహ్వానం...**

సచివాలయంలో డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 7, 8, 9 తేదీల్లో సచివాలయ ప్రాంగణం.. నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో తెలంగాణ సంబరాలు అద్భుతంగా నిర్వహించనున్నట్లు సీఎం చెప్పారు. తెలంగాణ సంస్కృతికి పట్టం కట్టే కార్యక్రమాలు, పిండి వంటలు, మహిళా సంఘాల స్టాళ్లతో ఒక పండగ వాతావారణం నెలకొంటుందని సీఎం చెప్పారు. బోనాలు, వినాయక నిమజ్జనం చేసుకునేప్పుడు ఎలాంటి వాతావరణం ఉంటుందో అలాంటి వాతావరణం ఉంటుందన్నారు. ప్రజలంతా వాటిలో పాల్గొనాలని సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ప్రతిపక్ష నేత కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఎంఐఎం, సీపీఐ, ఇతర ప్రతిపక్ష నేతలను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. కేసీఆర్ తో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కలిసి ఆహ్వానిస్తారని సీఎం తెలిపారు. ఈ ఉత్సవానికి ప్రతిపక్ష నేత వచ్చి పెద్దరికం నిలుపుకోవాలని సీఎం సూచించారు.

**చట్టం తన పని తాను చేసుకుపోతుంది...**

ప్రతి దానికి అడ్డు తగలకూడదనే ఇంగితం హరీశ్ రావు, కేటీఆర్ కు లేకపోవచ్చని.. వారిది చిన్న పిల్లల మనస్థత్వమని సీఎం అన్నారు. పెద్ద వారైన కేసీఆర్ వారికి సర్ధి చెప్పాలన్నారు. ఇష్టారీతిగా వ్యవహరించడం ఎవరికీ మంచిది కాదని.. అలా చేసే వారి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ , ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ చిన్నా రెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## 78వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బుయ్యని మనోహర్ రెడ్డి

## తాండూరు శాసనసభ్యులు తెలంగాణ హోంగార్డ్స్ గౌరవ అధ్యక్షులు




హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: డిసెంబర్ 6న హోంగార్డ్స్ దినోత్సవ సందర్భంగా యావత్ తెలంగాణ హోంగార్డ్స్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్న హోంగార్డ్స్ గౌరవ అధ్యక్షులు వికారాబాద్ తాండూరు నియోజకవర్గం శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి అలాగే తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ కమిటీ సభ్యులకు కూడా వివిధ జిల్లాలలో జిల్లా కమిటీ సభ్యులతో కానీ జిల్లా హెడ్ క్వార్టర్లలో కానీ తెలంగాణ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లాలో పాసింగ్ ఆఫ్ పెరడు మరియు వివిధ కార్యక్రమాలు జిల్లా కమిషనర్లు నిర్వహిస్తూ ఉన్నారు. మరికొన్ని జిల్లాలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్న రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్,: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్వాల్ దయానంద్ " రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారస్వామి,' రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ అలాగే హరిబాబు ", చాంద్ పాషా తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటున్నారు.

# సమసమాజ స్ఫూర్తి ప్రదాత

భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఇతర అగ్రవర్ణాలతో సమానంగా అన్ని హక్కులు. పోరాడే అవకాశాలు కల్పించిన ఈ తరం మహనీయుడు సామాన్యులకు నిత్యం చిరస్మరణీయుడైన బి ఆర్ అంబేద్కర్ జన్మదినం, వర్ధంతిని ఎఒక్క రోజుకో పరిమితం చేసుకోవడం కాకుండా ప్రతి రోజు గుర్తుంచుకోవాల్సిన పవిత్రం దినాలు. ఈ నాడు మనం స్వేచ్ఛగా స్వతంత్రంగా ఆలోచించు కోవడానికి అనువైన పరిస్థితులు కల్పించిన గొప్పతనం కూడా ఆయనదే. రాజ్యాంగంలోని ప్రతి విభాగ రచనలో మిగతా వారి కృషితో పాటు, అంబేద్కర్ ముందుచూపు కనబడుతుంది. ఆయన జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను ఈరోజు మననం చేసికోవడం అంటే మన స్ఫూర్తిదాత జీవితాన్ని మనకు స్ఫూర్తి కలగాలని కోరుకోవడమే తప్ప ఆయనకు మనం చేసేది ఏమి లేదు. భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్ర కారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి.. 1881 ఏప్రిల్ 14న నాటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరం ఐన మూమ్ ఊరిలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ, చివరి సంతానంగా జన్మించిన భీమ్ రావు, క్రమశిక్షణతో పెరిగి ప్రతిదినం రామాయణ భారత, తుకారాం, మోరోపంత్ ల గీతాలు గానం చేసేవారు. ఆధునిక మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణంలో ఆయన కుటుంబం జీవించినందున, మరాఠీ నేపథ్యాన్ని కలిగి ఉన్నారు. వారి కుటుంబం శాకాహారం తీసుకునేది. మొహర్లు అస్పృశు లుగా, పరిగణింపబడిన కాలంలో, బాల్యం నుండి అంటరాని తనాన్ని ఎదుర్కొని, ఎన్నో అవమానాలకు గురైనారు. 1996లో ప్రాథమిక విద్య, ఎలిఫిన్స్టన్ హైస్కూల్ లో 1907లో ఎస్ ఎస్ ఎల్ సీ పూర్తి చేశారు 1908లో 16వ ఏటనే రమా బాయ్ తో వివాహం జరిగింది. బరోడా మహారాజు షాయాజీ గాయేక్వాడ్ ద్వారా 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో ఎలిఫిన్స్టన్ కళాశాలలో బిఏ ఉత్తీర్ణులు అయినారు. 1913లో రాజుగారి ఆర్థిక సాయంతో కొలంబియా యూనివర్సిటీలో చేరారు. 2015 లో – ఎం. ఏ, పీహెచ్ డీ సాధించారు. 17 లో తిరిగి వచ్చి మహారాజు మిలిటరీ కార్య దర్శిగా పనిచేశారు. కొల్హాపూర్ మహ రాజు సాహు మహారాజ్ సహాయంతో, "మూక్ నాయక్" పక్ష పత్రిక కు సంపాదకత్వం వహించారు సాహూ మహరాజ్ సాయంతో 1920లో విదేశీ చదువులకు పయనమయ్యారు. 22 లో బారిస్టర్ ఎట్ లాకు ఆహ్వానం అందింది. 27 మార్చి 20న మహద్ చెరువు నీరు స్వీకరించి పోరాటం జరిపారు. 27లో "బహిష్కృత భారతి"" మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించారు. 27 డిసెంబర్ 25న "మనుస్మృతి"ని దహనం చేశారు. 1930లో నాగపూర్ ప్రసిద్ధ ఉపన్యాసం గావించారు. 30 నవంబర్ 12న మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2వ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మహాత్మా గాంధీతో తీవ్రంగా విభేదించారు. 32 లో రాంసే మెక్ డొనాల్డ్" కమ్యునల్ అవార్డు" ప్రకటన ద్వారా ప్రత్యేక నియోకవర్గాల ప్రతిపాదన జరిగింది. పూనా ఒప్పందం ద్వారా కమ్యునల్ అవార్డు కన్నా ఎక్కువ స్థానాలు వుమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. 35 మార్చి 4న రమాబాయ్ మరణించింది. 36లో కుల నిర్మూలన గ్రంథాన్ని రచించారు. 42 జూలై 18న షెడ్యూలు కులాల ఫెడరేషన్ ను స్థాపించారు. 42 నుండి 46 వరకు వైస్రాయి క్యాబినెట్ లో "కార్మిక మంత్రి"గా పని చేశారు 47 ఆగస్టు 3న "న్యాయశాఖ మంత్రి"గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 19న "రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్" గా నియమితులైనారు. 48 ఏప్రిల్ 15న తమ 5వ ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదా కబీర్ ను ద్వితీయ వివాహమాడారు. నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. 51 లో న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. 52 లో ముంబాయి శాసన సభ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 56 అక్టోబర్ 14న నాగపూర్ లో "బౌద్ధ మతం స్వీకరించారు. డిసెంబర్ 6న ఢిల్లీలో పరమపదించారు. అంబేద్కర్ మరాఠీ, హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, పాళీ సంస్కృతం, బెంగాలీ, పర్షియన్, ఫ్రెంచ్, జర్మన్ తదితర భాషలలో ప్రావీణ్యత సాధించడమే కాక పాళీ ఇంగ్లీష్ నిఘంటువు కూడా రాశారు. ఆయనను ఒక వ్యక్తిగా కాక, శక్తిగా, మహోదీద్యమంగా, విద్యావేత్తగా, సాంఘిక సంస్కర్తగా, స్వతంత్ర ప్రతిభకు చిరునామాగా, సాహిత్య వ్యాప్తికి నిరంతర కృషి సల్పి మానవత్వాన్ని, సకల జన సంక్షేమాన్ని కోరిన భారత రత్నంగా, ప్రతి భారతీయుడు పూర్తిగా స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంది.

## ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకా లతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్థ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు.ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగు తున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయ కుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయ వాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

# తెలంగాణ ఆర్థర్ కాటన్ అలీ నవాజ్ జంగ్ బహదూర్

తెలంగాణ ఆర్థర్ కాటన్‌గా, తెలంగాణ నీటిపారుదల పితామహుడిగానూ, అభివర్ణించ బడిన నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ తెలంగాణ గర్వించదగిన హైదరాబాదుకు చెందిన గొప్ప ఇంజనీరు. ఆయన 1877, జూలై 11న హైదరాబాదు లోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1949 డిసెంబరు 6న హైదరాబాదులో మరణించారు. సెయింట్ జాన్ గ్రామర్ స్కూల్, నైజాం కళాశాలల్లో చదువు కున్నారు. మంచి మార్కులతో చదువులో ప్రతిభ కనబరిచారు. పలు ఉపకార వేతనాలను పొందారు. ఆయన ప్రతిభను గుర్తించిన ఆరో నిజాం ఆయనను చదువుకోవడం లండన్ పంపారు. ఆయన ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చారు. నిజాం సంస్థానంలో పబ్లిక్ వర్క్స్ శాఖలో ఉద్యోగంలో చేరారు. చీఫ్ ఇంజినిరింగ్ సెక్రెటరీ స్థాయికి చేరుకున్నారు. నిజాం ప్రభువు ప్రోత్సాహంతో తన హయంలో ఎన్నో ఇంజనీరింగ్ నిర్మాణాలు చేపట్టారు. ప్రతి పనినీ గమనిస్తూ దగ్గరుండి నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యేలా చేశారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా ఆసుపత్రి, యునానీ దవాఖాతా నిర్మాణంలో ఆయన ఇంజనీరింగ్ ప్రతిభ బహిర్గతం అవుతుంది. నాటి హైదరాబాద్ రాజ్యంలో అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, నిర్మింప చేశారు. తెలంగాణ ప్రాంతంలో గోదావరి, మంజీరా నదులపై పలు సాగునీటి ప్రాజెక్టులు, డ్యామ్లు, హైదరాబాద్, చారిత్రక కట్టణం నిర్మాణాలను ఆయనే డిజైన్ చేశారని చరిత్రకారులు చెపుతారు. ప్రభుత్వాలపై భారం పడకుండా దీర్ఘకాలం రైతులకు ప్రజలకు ఉపయోగకరంగా తక్కువ ఖర్చు, నాణ్యతతో కూడిన సాగునీటి ప్రాజెక్టులు నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ నిర్మించారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ గౌరవార్థం తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా 2014, జూలై 10న జి.ఓ. నంబరు 18 జారీచేసి, అలీ నవాజ్ జంగ్ బహదూర్ జన్మదినాన్ని తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం అధికారికంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

ఏడాదికి లక్షల మంది ఇంజనీర్లు తయారవు తున్నారు. ఆయా విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు యూనివర్సిటీలు సేవలు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు తమ పిల్లలు... వైద్యుడు, ఇంజనీరు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగిన ఈ విద్య కోసం పోటీ పడి చదువు తున్నారు. ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థులు అహో రాత్రులు కష్టపడు తున్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తికాక ముందే నేడు స్వ, విదేశీ కంపెనీల క్యాంపస్ ఎంపికల పేరుతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. వేల నుంచి లక్షల వరకు వేతనాల చెల్లిస్తున్నారు. గతంలో ఎంతో ఆదరణ చూరగొన్న సివిల్ ఇంజనీరింగ్ ప్రభుత్వ రంగంలో అవినీతిలో కూరుకు పోయిందనే ఆరోపణలున్నాయి. ఇదే ప్రయివేటు సెక్టార్‌లో ప్రతిభతో కూడిన కాసుల గల గలల కొలమానంగా మారింది. ప్రభుత్వ ఆధీనంలో అభివృద్ధిలో భాగంగా వేసిన రోడ్లు, కట్టిన భవనాలు, నిర్మించిన చెరువులు, ప్రాజెక్టులు, వేసిన పైపులైన్లు కూలి పోవడం, తెగి పోవడం, పగిలి పోవడం గమనిస్తూనే ఉన్నాం. కారణాలు ఏమైనప్పటికీ నాణ్యతకు ప్రతిభ తోడు కాక పోవడమే అని నిపుణులు అంటున్నారు. నాణ్యతకు రాజకీయం, అవినీతి అడ్డుగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇంజనీరింగ్ రంగంలో రాణించి, తెలంగాణ ఆర్థర్ కాటన్‌గా, తెలంగాణ నీటిపారుదల పితామహుడిగా పేరెన్నిక గన్న నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ పుట్టిన రోజున జరుపుకునే తెలంగాణ ఇంజనీర్స్ డే సందర్భంగా సృజనాత్మకమైన వృత్తి నైపుణ్యాలతో పరిమితమైన వనరుల తోనే నాణ్యమైన పనులు నిర్వహించి మోక్ష గుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్, నవాజ్ జంగ్ బహదూర్ వలే ప్రజల మదిలో చిరకాలం నిలిచి పోయేందుకు ప్రతీ ఇంజనీర్ కృషి చేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

## బానిసత్వానికి విముక్తి ఎప్పుడు?

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణంబీ పరపీడన పరాయణత్వంబీ నరజాతి చరిత్ర సమస్తం అన్న శ్రీశ్రీ మాటలు అందరికీ గుర్తే. వారన్నట్టుగా బానిసత్వం మానవ సమాజంలో అంతర్భాగం అనడానికి అనేక మచ్చుతునకలుగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పది మంది పిల్లలలో ఒకరు పని చేస్తున్నారు. నేడు జరుగుతున్న బాలకార్మికులలో ఎక్కువ భాగం ఆర్థిక దోపిడీ కోసమే. ఇది బాలల హక్కుల ఒప్పందానికి విరుద్ధం. ఇది ఆర్థిక దోపిడీ నుండి, పిల్లల చదువుకు ఆటంకం కలిగించే లేదా హాని కలిగించే అవకాశం ఉన్న ఏదైనా పని నుండి రక్షించబడే పిల్లల హక్కును గుర్తించింది. పిల్లల ఆరోగ్యం లేదా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, నైతిక లేదా సామాజిక అభివృద్ధి అనేది ముఖ్యం. ఆధునిక బానిసత్వం ప్రధాన రూపాలు బానిసత్వం చరిత్రలో వివిధ మార్గాల్లో అభివృద్ధి చెందిందని వ్యక్తీకరించబడింది. బానిసత్వం కొన్ని వాటి పూర్వపు రూపాల్లోనే కొనసాగుతుండగా, మరికొన్ని కొత్తవిగా రూపాంతరం చెందాయి. యుఎన్ మానవ హక్కుల సంస్థలు సాంప్రదాయ విశ్వాసాలు మరియు ఆచారాలలో పొందుపరచబడిన పాత రకాల బానిసత్వం నిలకడను నమోదు చేశాయి. ఈ బానిసత్వం రూపాలు సమాజంలోని అత్యంత దుర్బలమైన సమూహాలపై దీర్ఘకాలిక వివక్ష ఫలితంగా ఉన్నాయని తెలిపింది. నిర్బంధ శ్రమ, ఋణ బంధం వంటి సాంప్రదాయిక రకాలైన బలవంతపు శ్రమలతో పాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రతి రకమైన ఆర్థిక దోపిడీకి రవాణా చేయబడిన వలస కార్మికులు బలవంతపు శ్రమ సమకాలీన రూపాలు ఉన్నారు. బలవంతంగా పనిచేస్తున్నటువంటి వారిలో పిల్లలు ఒకరుగా ఉన్నారు. ప్రైవేట్ రంగంలో సుమారు 86% మంది ప్రజలు బలవంతపు పనులే చేస్తున్నారు. బలవంతపు వాణిజ్య లైంగిక దోపిడీకి గురైన వారిలో దాదాపు ఐదుగురిలో నలుగురు మహిళలు ఉంటున్నారు.

ఇలా వ్యక్తుల స్వేచ్ఛను హరిస్తూ, వారిని నియంత్రణలో ఉంచుకుంటూ, లాభార్జన చేస్తూ, శ్రమ దోపిడీకి పాల్పడేటువంటి వారు ఎందరో ఉన్నారు. ఇవే కాక లైంగిక దోపిడీకి కూడా పాల్పడుతున్నారు. ఆర్థికపరమైనటువంటి ఇబ్బందుల వల్ల బలవంతంగా వ్యభిచారంలోకి దించడం, చిన్నపిల్లలను సైన్యంలో ఉపయోగించడం, బలవంతపు పెళ్లిళ్లు చేయడం వంటివి అన్నీ కూడా బానిసత్వం కింద గుర్తించవచ్చు. ప్రపంచంలో కొన్ని కోట్ల మంది బానిసత్వంలో ఉన్నారు. ప్రపంచం మొత్తం మీద వెట్టి చాకిరి చేస్తున్నటువంటి పిల్లలు ఎంతమంది ఉన్నారు? వారి జీవన విధానం ఏ విధంగా కొనసాగుతుంది? బాలకార్మికులు ఏయే ప్రాంతాలలో పనిచేస్తున్నారు? దాని నుండి విముక్తి చేయడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించింది. శ్రమ దోపిడీకి గురవుతున్న వారి స్థితిగతులు ఏంటని పరిశీలించగా ఎక్కువ మంది క్వారీలు, ఇటుక తయారీ పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాలు, పట్టు పరిశ్రమలు, కొన్ని పారిశ్రామిక రంగాల్లో అనగా బట్టల ఫ్యాక్టరీ, చెప్పుల ఫ్యాక్టరీ వాటిలో కూలి పనులు చేస్తున్నారని గుర్తించడం జరిగింది. పరిశ్రమలు నిర్వహించేటువంటి పారిశ్రామికవేత్తలు, వివిధ షాపింగ్ మాల్స్ ఓనర్లు రోజుకు 16 గంటలకు పైనే వారితో పని చేయించుకుంటున్నారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మెలగాలి. అలా అందరూ నడుము కట్టి ముందుకు సాగినప్పుడే ఈ బానిస వ్యవస్థను రూపుమాపిన వారమవుతాం. 100% కాకున్నప్పటికీని కొంత మందినైనా ఈ వ్యవస్థనుండి రక్షించిన వారమవుతాం.

## డేంజర్ లో ముల్లాపెరియార్ డామ్

తిరువనంతపురం, డిసెంబర్ 5, సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాలు ఉంటే.. అక్కడ గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. పంటలు బాగా పండుతాయి. సాగు, తాగునీటికి కొరత ఉండదు. కానీ, మన దేశంలోని ఓ డ్యామ్ ఇప్పుడు లక్షల మందిని భయపెడుతోంది. ఎప్పుడు కూలుతుందో అని ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదం కారణంగా ప్రమాదం జరుగకుండా నివారించే చర్యలపై నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టే.. కేరళలో ఉన్న 130 ఏళ్ల చరిత్ర ఉన్న ముల్ల పెరియార్ డ్యాం. పురాతన డ్యాం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. భారీ వర్షాలు కురిసినప్పుడు సమీప గ్రామాలు, పట్టణాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ప్రస్తుతం తమిళనాడులో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరోసారి ముల్ల పెరియార్ డ్యామ్‌పై చర్చ జరుగుతోంది. ఈ డ్యామ్ బద్ధలైతే ఐదు జిల్లాల్లో ఊహకందని నష్టం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 4.5 లక్షల మంది ప్రజలతోపాటు, వారి ఆస్తులను మింగేస్తుంది. అని ఆనకట్ట భద్రతను పరిశీలిస్తున్న నిపుణులే హెచ్చరిస్తున్నారు.తమిళనాడులో ఉన్న పెరియార్ నదిపై 1880లో అప్పటి బ్రిటిస్ ప్రభుత్వం మద్రాసు ప్రెసిడెన్సీలో అధికారంలో ఉన్న ట్రావెన్ కోసం సంస్థానానికి అధిక వ్యవయంతో నిర్మించిన ముల్ల పెరియార్ డ్యామ్ 1895 లో పని ప్రారంభించింది. నిర్మాణంలో ఉపయోగించిన మోర్టార్ ఈ రికీ డ్యామ్‌లో 8,100 ఎకరాల్లో సుర్టీ, సున్నపురాయి మిశ్రమంగా ఉంది. డ్యామ్‌పై వివాదం మిలియన్ల మంది ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేసే చెత్త రాజకీయంగా దిగజారింది. ఆనకట్ట పెరియార్ నదిపై నిర్మించబడింది, ఇది అంతర్ రాష్ట్ర నది కాదు. కొత్త డ్యామ్ నిర్మాణం కోసం ముందుకు వెళ్లేందుకు కేరళ ప్రభుత్వానికి తమిళనాడు నుంచి ఎలాంటి గ్రీన్ సిగ్నల్ అవసరం లేదు. ఇక డ్యామ భద్రతపై అధ్యనం చేసిన ప్రముఖ హైడ్రాలజిస్ట్, ఢిల్లీలోని ఐఐటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపత ప్రొఫెసర్ ఎకే.గోసైన్ భారీ వర్షాలుకురిస్తే డ్యాం కూలిపోవడం ఖాయమని తెలిపారు.ఇదిలా ఉంటే ముల్ల పెరియార్ డ్యామ్ తహిళనాడులో ఐదు జిల్లాలకు తాగునీటి సరఫరా, సాగునీటి సరఫరా చేస్తుంది.

# మళ్లీ జనంలోకి జగన్



విజయవాడ, డిసెంబర్ 5,కూటమి ప్రభుత్వానికి రివర్స్ అటాక్ ఇవ్వడంలో, ఏమాత్రం ఆలస్యం చేయవద్దని అనుకున్నారో ఏమో కానీ, ఈసారి పెద్ద ప్లాన్ తో మీడియా సమావేశం నిర్వహించారు జగన్. ఈ సమావేశంలో ఉద్యమ బాట పట్టనున్నట్లు, తమ కార్యకర్తలపై నమోదైన కేసులపై న్యాయ పోరాటం సాగించనున్నట్లు జగన్ తెలిపారు.ఏపీలో జరిగిన ఎన్నికల్లో ఊహించని షాక్ తిన్న మాజీ సీఎం జగన్ ఇప్పుడిప్పుడే ఉద్యమబాటకు శ్రీకారం చుట్టారు. కేవలం 11 సీట్లు వైసీపీకి పరిమితం కాగా, క్యాడర్ కొంత ఆందోళన చెందింది. దీనితో పలు దఫాలుగా ఆయా జిల్లాల నాయకులతో జగన్ సమావేశాన్ని సైతం నిర్వహించారు. వైసీపీ సోషల్ మీడియాకు చెందిన కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేస్తున్న తరుణంలో, ఇటీవల మీడియా ముఖంగా జగన్ సీరియస్ అయ్యారు. అలాగే కూటమి ప్రభుత్వం అబద్దపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అయితే ప్రభుత్వం మాత్రం తన పని తాను చేసుకుపోతూ, పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది.కాగా జగన్ తాజాగా వైయస్ఆర్‌సీపీ ఉద్యమ బాట షెడ్యూల్ ను ప్రకటించారు. డిసెంబరు 11న రైతుల తరపున వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేయనున్నట్లు, అందులో భాగంగా ర్యాలీగా వెళ్లి అన్ని జిల్లాల కలెక్టర్లకి వినతిపత్రం అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంపై అన్యాయంగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని, దీనితో ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు తప్పవని జగన్ అన్నారు. కరెంట్ ఛార్జీల బాదుడే బాదుడుపై డిసెంబరు 27న ప్రజలతో ర్యాలీ నిర్వహించి, అన్ని జిల్లాల ఎస్ఈ, సీఎండీ కార్యాలయాల్లో వినతిపత్రం అందించే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కొత్త ఏడాది జనవరి 3న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు సాగిస్తామని ప్రకటించారు.అన్ని జిల్లాల్లో వైసీపీ ఉద్యమబాట సాగుతుందని, వైసీపీ శ్రేణులు కార్యక్రమాలను విజయవంతం చేయాలని జగన్ పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ ను వైసీపీ కార్యకర్త పులి సాగర్ కలిసి రాజమహేంద్రవరంలో పోలీసులు తనపట్ల అమానవీయ రీతిలో ప్రవర్తించారని వివరించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జగన్ హామీ ఇచ్చారు. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని పార్టీ నేతలకు జగన్ సూచించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదైన కేసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని జగన్ వారికి హామీ ఇచ్చారు. ఏదిఏమైనా ఇక నుండి వైసీపీ ఉద్యమబాట పడుతుండగా, కూటమి నేతల రియాక్షన్ ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి.

## రంగంలోకి సీఐడీ..
## రేషన్ బియ్యం లెక్క తేల్చేస్తారా

కాకినాడ, డిసెంబర్ 5,కాకినాడ పోర్టులో రైస్ పట్టుబడింది. ఆ తర్వాత జీవీరావు పేరు బలంగా వినిపిస్తోంది. ఇంతకీ జీవీరావు అలియాస్ కర్నాటి వెంకటేశ్వరారావు ఎవరు? కాకినాడ సీ పోర్టు మాజీ యజమాని.కాకినాడు పోర్టుకు సంబంధించి 1999లో ప్రభుత్వంతో ఓ ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత పోర్టు నిర్మాణం మొదలైంది. కాకినాడఇన్ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్ పేరు మీద నడిచింది. ఈ మొత్తానికి కేవీరావు దగ్గరుండి చూసుకున్నారు. భూమి సేకరణ, నిర్మాణం వరకు అన్నీ తానై నడిపారు. కాకినాడ సీ పోర్టుకు సంబంధించి 2001 నుంచి 2019 వరకు ఎలాంటి సమస్య రాలేదు.టీడీపీ అధినేత చంద్రబాబుకు జీవీ రావు సన్నిహితంగా ఉంటారన్న అనుమానం వైసీపీ నేతలకు వచ్చింది. కాకినాడ సీ పోర్టు అంశంలో కేవీరావు–శరత్ చంద్రారెడ్డి మధ్య ఎలాంటి వివాదాలు లేవు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే కాకినాడ పోర్టులో జరిగిన లావాదేవీలపై విచారణకు ఆదేశించింది.స్పెషల్ ఆడిట్ పేరుతో ఫాల్స్ క్లయిమ్ చేసినట్టు ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో జీవీరావుకు 1,000 కోట్ల రూపాయల పెనాల్టీ విధించింది అప్పటి వైసీపీ సర్కార్. అరెస్ట్ వారెంట్లు ఇష్యూతోపాటు ఆస్తుల జప్తు, పోర్టు స్వాధీనమంటూ అధికారం యంత్రాంగాన్ని మోహరించింది. ఇలా రకరకాలుగా కేవీరావు ఫ్యామిలీని బెదిరించారు అప్పటి వైసీపీ పాలకులు.కాకినాడ సీ పోర్టును అరబిందోకు రాసి ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారట అప్పటి పాలకులు. అందుకు జీవీరావు ససేమిరా అనడడంతో ఓ రేంజ్‌లో టార్చర్ చేశారట. చివరకు రాత్రికి రాత్రి సంతకాలు చేయించుకుని మెడ పట్టుకుని బయటకు గెంతేశారు. పోర్టు విషయంలో ఆయన దగ్గరున్న 41 శాతం షేర్లను బలవంతంగా తీసుకున్నారట.షేర్లను జీవీరావు అమ్మిన సందర్భం ఎక్కడా రాలేదు. పోర్టుకు సంబంధించి దాదాపు 2 కోట్ల 15 లక్షల షేర్లు ఉన్నాయి. మార్కెట్లో వాటి విలువ అక్షరాలా 1600 కోట్ల రూపాయలన్నమాట. ఒక్కమాటలో చెప్పాలంటే కాకినాడ సీ పోర్టును ఆయన నుంచి బలవంతంగా లాక్కున్నట్లు తెలుస్తోంది.జీవీ రావు నుంచి పోర్టు కొనుగోలు చేసినట్టు రికార్డుల్లో ఎక్కడా కనిపించలేదు. కాకపోతే షేర్లు మాత్రం టాన్స్‌ఫర్ అయినట్టు కనిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం వేసిన 1000 కోట్ల పెనాల్టీ చివరకు 10 కోట్లకు చేరింది. ఆ మొత్తాన్ని అరబిందో కంపెనీ చెల్లిందా లేదా అనేది తెలీదు.కాకినాడ సీ పోర్టు విషయంలో మరో రెండు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. 75 కిలోమీటర్ల పరిధిలో రెండు పోర్టులు ఒకరి చేతిలో ఉండకూడదనేది చట్టం చెబుతోంది. దాన్ని రద్దు చేసి సీ పోర్టును అరబిందోకు అప్పగించినట్టు కనిపిస్తోంది.ఇదిలావుంటే కాకినాడ సీ పోర్టుకు దగ్గరలో మరొకటి ఉంది. కాకినాడ గేట్ వే పోర్టు ఉండేది. దాన్ని జీఎంఆర్ నిర్వహించేది. దీని పేరిట 1500 ఎకరాలు భూములు ఉండేవి. అలాగే కాకినాడ సెజ్ పేరిట 5600 ఎకరాలు ఉండేవి. కాకినాడ గేట్ వే పోర్టు, కాకినాడ సెజ్‌లను అరబిందో కొనుగోలు చేసింది. మూడింటిని అరవిందో కంపెనీకి వచ్చేలా అప్పటి వైసీపీ సర్కార్ పావులు కదిపింది.కాకినాడ సీ పోర్టు విషయంలో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. సీ పోర్టులో 41 శాతం వాటాను అరబిందో దక్కించుకోవడంపై సీఐడీకి ఫిర్యాదు చేసింది కాకినాడ పోర్టు యాజమాన్యం. వెంటనే చంద్రబాబు కేబినేట్ ఈ వ్యవహారాన్ని సీఐడీకి అప్పగించడం చకచకా జరిగిపోయింది. పోర్టు మార్పిడి వ్యవహారంలో ఇంకెన్ని విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

## కొడుకు కోసం మళ్లీ పత్తిపాడు...
## వైసీపీ నుంచి సీటు కోసం కర్చీఫ్

రాజమండ్రి, డిసెంబర్ 5, ముద్రగడ పద్మనాభం.. కాపు రిజర్వేషన్ ఉద్యమ నేతగా పేరు.. కాపులపై తనకే పేటెంట్ ఉన్నట్లు మాట్లాడుతుండటం ఆయన స్టైల్.. దశాబ్దకాలం ప్రత్యక్షరాజకీయాలకు దూరంగా ఉంటున్న ఆయన.. వైసీపీ లీడర్ అవతారమెత్తారు. వైసీపీకి కాపు సామాజికవర్గం మద్దతు కూడగట్టడానికి నానా పాట్లు పడ్డారు. ఆ క్రమంలో ఆయన చంద్రబాబు సహా పవన్‌కళ్యాణ్, చిరంజీవిలపై సంచలన వ్యాఖ్యలు చేసి విమర్శలు మూటగట్టుకున్నారు. పిఠాపురంలో పవన్‌ని ఓడించకపోతే తన పేరు మార్చుకుంటానని శపథం చేసి.. పద్మానాభరెడ్డిగా మారిపోయారు. అలాంటాయన తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారిందిప్పుడు.ముద్రగడ పద్మనాభం ..కాపు ఉద్యమ నేతగా తెగ హడావుడి చేశారు. మూడుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి ఎంపీగా, రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేసిన సీనియర్ పొలిటీషియన్.. గోదావరి జిల్లాల్లో బలమైన కాపు సామాజిక వర్గానికి పెద్దన్నగా వ్యవహరించడానికి నానా పాట్లు పడ్డారు. అలాంటి ముద్రగడ పద్మనాభం మాటంటే మాటే అని పలు సందర్భాల్లో నిరూపించుకున్నారు. పవన్ కళ్యాణ్ పిఠాపురంలో గెలిస్తే తాను పేరు మార్చుకుంటాను అని సవాల్ చేసి దానికి కట్టుబడి పద్మనాభరెడ్డి అని మార్చుకున్నారు.అంత పట్టుదల కలిగిన మనిషి అయిన ముద్రగడ ఇపుడు ఈ ఏజ్ లో ఈ స్టేజ్ లో తన పంతాన్ని పట్టుదలను వీడుతున్నట్లు కనిపిస్తున్నారు. ముద్రగడ పద్మనాభానిది సొంత నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు. ఆయన తండ్రి ముద్రగడ వీర రాఘవరావు 1962, 1967లలో ఇక్కడ నుంచే రెండు సార్లు పోటీ చేసి గెలిచారు. ఆయన మరణం తరువాత 1978లో ముద్రగడ ఇదే సీటు నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.ఆ తరువాత ముద్రగడ పద్మనాభం టీడీపీలో చేరారు. 1983, 1985లలో ఆయన ప్రత్తిపాడు నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా పనిచేశారు. 1989లో ఆయన కాంగ్రెస్ నుంచి పోటీ చేసి అదే ప్రతిపాడులో ఘన విజయం సాధించారు. అయితే 1994లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ముద్రగడను ప్రతిపాడు ఓటర్లు మొదటి సారి ఓడించి కోలుకోలేని షాక్ ఇచ్చారు . దాంతో ముద్రగడ పూర్తిగా రాజకీయ నిర్వేదానికి లోనై ఇక ఈ జన్మలో ప్రత్తిపాడు నుంచి పోటీచేయనని ప్రకటించారు. అసలు ప్రత్తిపాడులో అడుగుపెట్టబోనని శపథం కూడా చేశారు.తర్వాత మళ్లీ టీడీపీలో చేరిన ముద్రగడ పద్మనాభం కాకినాడ ఎంపీగా గెలిచారు. తర్వాత 2009లో ముద్రగడను దివంగత నేత వైఎస్సార్ పిలిచి మరీ ప్రత్తిపాడు నుంచి పోటీచేయాలని అడిగారు. కానీ ఆయన ప్రత్తిపాడు నుంచి చేయనని మరోసారి స్పష్టం చేశారు. అంతే కాదు కాపు ఓటర్లు అధికంగా గల పిఠాపురం నుంచి పోటీ చేస్తానని చెప్పి టికెట్ తెచ్చుకున్నారు. అయినా ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. వైసీపీ నాయకుడిగా ఉన్న ముద్రగడ మళ్లీ ప్రత్తిపాడు వైపు చూస్తున్నారన్న టాక్ నడుస్తోంది. మరి ప్రత్తిపాడులో పోటీ చేయను అని చెప్పి.. దాదాపు మూడు దశాబ్దాలుగా ఆ నియోజకవర్గానికి దూరంగా ఉన్న ముద్రగడ మళ్లీ ప్రత్తిపాడు వైపు చూస్తున్నారన్న అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన కోసం కాదని తన కుమారుడు గిరి రాజకీయ భవిష్యత్తు కోసం అని ఆయన తన సన్నిహితులతో చెబుతున్నారని ప్రచారం సాగుతోంది.ముద్రగడ కుమారుడు గిరిబాబుని ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జిగా అధినాయకత్వం నియమిస్తుందని అంటున్నారు. తనతో పాటు, తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన ప్రత్తిపాడు నుంచి తన వారసుడిని పోటీకి దించి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ముద్రగడ చూస్తున్నారంట. ముద్రగడకి పిఠాపురంపై ఆసక్తి ఉన్నా.. అక్కడ పవన్‌కళ్యాణ్ ఉండటంతో ఇక కుమారుడికి గెలిచే సీన్ అందదని .. అందుకే గత్యంతరం లేని స్థితిలో ప్రత్తిపాడు వైపు చూస్తున్నారని చెప్తున్నారు.కుమారుడి భవిష్యత్తు దృష్ట్యా ముద్రగడ తన పట్టు సడలించుకుని ప్రత్తిపాడు నుంచి వారసుడిని దించి వైసీపీ తరఫున వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకోవాలని చూస్తున్నారని టాక్ నడుస్తోంది. అదే జరిగితే మూడు దశాబ్దాల క్రితం తాను పట్టిన శపథాన్ని ముద్రగడ పక్కన పెట్టి ప్రత్తిపాడులో రాకీయం మొదలుపెడతారన్న మాట. అయినా ముద్రగడ అనుకుంటే సరా.. జగన్ వారికి అవకాశమివ్వాలి కదా.

## ఇరిగేషన్ ప్రాజెక్టులపై సర్కార్ దృష్టి

విజయవాడ, డిసెంబర్ 5, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పునరావాసం, పరిహారం, భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల చేసింది. 2026నాటికి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి నిమ్మల తెలిపారు. డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను కూడా విడుదల చేయనున్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ, ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారని మంత్రి వివరించారు. 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని మంత్రి వివరించారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి చత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు కూడా అందిస్తామన్నారు.

హంద్రీ-నీవా:

రాయలసీమకు లైఫ్ లైన్ వంటి హంద్రీ-నీవా ప్రాజెక్టును గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదని ఆరోపించారు. హంద్రీ-నీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలుపెడతామన్నారు. డిసెంబర్-జనవరి నెలల్లో హంద్రీ-నీవా పనులు ప్రారంభిస్తారు.

చింతలపూడి:

4 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించే బహుళార్థక ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కు రూ.73 కోట్ల పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. 3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో 3 సంవత్సరాలు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో చింతలపూడి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేశారన్నారు.

వెలిగొండ:

ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లు పాలకులు మొద్దు నిద్రపోయారని, అవాస్తవాలు-అసత్యాలు వెల్లడించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి వాస్తవ పరిస్థితిని సమీక్షించారని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల సమయంలో రైతులను కూడా దగ్గరకు రానీయకుండా ప్రాజెక్టును అంకితం చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేశారన్నారు. 2026 జూన్ కల్లా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

వాటర్ పాలసీ:

తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్దపీట వేసేలా.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇటీవల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు 11 వేల టీఎంసీలు నీళ్లు రాష్ట్రానికి వచ్చినా వాటిలో 954 టీఎంసీలు మాత్రమే వాడుకున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలన్నా లక్ష్యంతో.. వరదలొచ్చినా, కరువు కాటకాలొచ్చినా రాష్ట్రాన్ని కాపాడాలన్న ముందుచూపుతో వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు.

నదుల అనుసంధానం:

ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నా .. సవాళ్లెన్ని ఎదురైనా గోదావరి - కృష్ణా - పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని గోదావరి - కృష్ణా - బనకచర్ల ప్రాజెక్టు ఇదొక గేమ్ ఛేంజర్ అని స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను మళ్లించి ప్రతి ఎకరాకూ సాగునీరందించాలంటే నదుల అనుసంధానం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రం రూపు రేఖలు మార్చే నదుల అనుసంధానాన్ని 2-3 ఏజెన్సీలతో తక్కువ ఖర్చుతో చేపట్టేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## . 47 కిలోమీటర్ల పరిధిలో వైజాగ్ మెట్రో

విశాఖపట్టణం, డిసెంబర్ 5, విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీ. అభివృద్ధి తోపాటు.. ట్రాఫిక్ కష్టాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. అటు సిటీ విస్తరిస్తోంది. దీంతో మెట్రో సర్వీసు అనివార్యమైంది. ఏళ్ల తరబడి మెట్రో డిమాండ్ ఉంది. ఎట్టకేలకు అది సాకారం కాబోతోంది.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. తాజాగా.. మొదటి దశలో చేపట్టే పనుల డీపీఆర్‌కు అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఈ నిర్ణయంపై విశాఖ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే విశాఖలో ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు

డీపీఆర్ ప్రకారం.. విశాఖ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు సుమారు 47 కిలోమీటర్ల పరిధిలో ఉంటుంది. ఇందులో గురుద్వారా-పాత పోస్టాఫీసు, తాటిచెట్లపాలెం-చినవాల్తేరు, స్టీల్‌ప్లాంటు-కొమ్మాది మార్గాల్లో మూడు కారిడార్లు ఉండనున్నాయి. వీటి మధ్య మొత్తంగా 42 రైల్వే స్టేషన్లు రానున్నాయి. దీనికోసం 11 వేల 498 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు.

కారిడార్ 1లో


వడ్లపూడి, శ్రీనగర్, చినగంట్యాడ, స్టీల్‌ప్లాంటు, గాజువాక, ఆటోనగర్, బీహెచ్‌పీవీ, షీలానగర్, కాకానినగర్, ఎన్ఏడీ, మాధవధార, మురళీనగర్, ప్రభుత్వ పాలిటెక్నిక్, విమానాశ్రయం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, గురుద్వారా, ఎంవీపీ కాలనీ, వెంకోజిపాలెం, హనుమంతువాక, మద్దిలపాలెం, ఆదర్శనగర్, జూపార్క్, ఎండాడ, శిల్పారామం, మధురవాడ, కొమ్మాది, క్రికెట్ స్టేడియం స్టేషన్లు ఉన్నాయి.

కారిడార్ 2లో

గురుద్వారా- పాత పోస్టాఫీసు మధ్య సుమారు 5 కిలోమీటర్లు ఉండనుంది. ఇందులో మొత్తం స్టేషన్లు ఉన్నాయి. ఆర్టీసీ కాంప్లెక్సు, డాబాగార్డెన్స్, సరస్వతీపార్క్, పూర్ణామార్కెట్, ద్వారకానగర్, పాతపోస్టాఫీసు. కారిడార్ 3 తాటిచెట్లపాలెం- చినవాల్తేరు మధ్య 6.75 కిలోమీటర్ల మేర ఉండనుంది. మొత్తం 7 స్టేషన్లు ఉన్నాయి. రైల్వే న్యూకాలనీ, రైల్వేస్టేషన్, అల్లిపురం కూడలి-ఆర్టీసీ కాంప్లెక్సు, సంపత్ వినాయగర్ ఆలయం, సిరిపురం, ఏయూ, చినవాల్తేరు స్టేషన్లు ఉన్నాయి.

మూడు కారిడార్ల నిర్మాణానికి 99.75 ఎకరాలు సమీకరించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు రూ.882 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మెట్రో ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయని.. మొదటి దశ పనులను వీలైనంత చేపట్టాలని అధికారులు ప్లాన్ చేస్తున్నారు. మొదటి దశ ప్రాజెక్టులో సవరించిన మార్పులను కేంద్రానికి సమర్పించామని చెబుతున్నారు.

## సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా పవన్



తిరుపతి, డిసెంబర్ 5, జనసేనాని అటె పాలనలో, అటు పాలిటిక్స్ లో తన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. నాయకత్వానికి సిసలైన బ్రాండ్ గా మారారు పవన్. తన స్థాయి ఏంటో, స్టామినా ఏంటో దేశానికి పరిచయం చేశారు. కూటమిలో ఒకడిలా కాకుండా కూటమికి ఒక్కడిలా ఎదిగారు పవన్. ఇచ్చిన మాట కోసం ఎంత దూరమైన వెళ్లే రకం పవన్. ఆ గుణమే ఆయనను లీడర్ గా నిలబెట్టింది. మహారాష్ట్ర ఫలితాల తర్వాత పవన్ క్రేజ్ పై దేశవ్యాప్తంగా కొత్త చర్చ మొదలైంది. ఆయన పాన్ ఇండియా పొలిటికల్ స్టార్ గా మారబోతున్నారా? పవన్ ఏది అడిగినా మోదీ సర్కార్ వెంటనే ఓకే చెబుతోంది కూడా అందుకేనా? ఎన్డీయేలో పవన్ ఈ రేంజ్ ప్రాధాన్యత వెనక అసలు కారణం ఏంటి? రాజకీయంగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఎలా ఉండే ఛాన్స్ ఉంది? ఢిల్లీ టూర్ తర్వాత తెరమీదకు వస్తున్న ప్రశ్నలు ఏంటి?పవన్ కల్యాణ్ అనేది పేరు మాత్రమే కాదు.. ఓ ఎమోషన్. చాలామంది అభిమానులు, అనుచరులు చెప్పే మాట ఇది. రాజకీయ నాయకుడు కాదు రాజకీయం తెలిసిన నాయకుడు అని పవన్ గురించి గర్వంగా చెబుతుంటారు ఫ్యాన్స్. దానగుణం, సమస్యలపై స్పందించే తీరు.. రాజకీయాలకు అతీతంగా ఆయనను నిజమైన లీడర్ గా నిలిపింది. ఈ క్రేజే కోట్ల మంది అభిమానులకు కారణమైంది. ఆయన మాటను శాసనంగా మార్చింది అనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి.ఆయన ఓ మాట అన్నా, ఓ నిర్ణయం తీసుకున్నా ఆ రేంజ్.. ఇంకో లెవెల్ అంతే. అదే ఇప్పుడు ఎన్డీయేకు కలిసి వస్తుందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఎన్డీయే ఎక్కడ లేని ప్రాధాన్యం కల్పిస్తోంది. కూటమిలో ఒకడిలా కాకుండా కూటమికి ఒక్కడిలా చూస్తోంది. ఢిల్లీలో ఆయన చక్రం తిప్పడానికి కారణం కూడా అదే.పవన్ ప్రచారం చేస్తే చాలు.. ఓట్లు వచ్చి పడుతున్నాయి. మహారాష్ట్రలో అదే జరిగింది. పవన్ ప్రచారం చేసిన ప్రతీ చోట ఎన్డీయే కూటమి అద్భుత విజయం సాధించింది. పవన్ ప్రచారం వల్లే గెలిచామని ఎమ్మెల్యేలు బహిరంగంగా చెబుతున్నారంటే ఆయన క్రేజ్ అర్థం చేసుకోవచ్చు.ఏపీలో కూటమి ఏర్పాటులో కీలకంగా కనిపించిన పవన్.. విజయంలోనూ అదే స్థాయి పాత్రను పోషించారు. ఈయన పవన్ మాత్రమే కాదు.. తుపాను అని స్వయంగా ప్రధాని మోదీ అంతలా పొగిడింది అందుకే. సొంత ప్రభుత్వంలోని లోపాలను కూడా ఎలాంటి మొహమాటం లేకుండా ఎత్తి చూపుతూ పాలనలోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం పై పవన్ స్పందించిన తీరు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు యావత్ దేశంలోనూ ప్రకంపనలు క్రియేట్ చేశాయి.

# న్యూ ఇయర్.. హామీలకు లైన్ క్లియర్

విజయవాడ, డిసెంబర్ 5, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో మాదిరి కేవలం అభివృద్ధిపైనే ఫోకస్ పెట్టడం లేదు. సంక్షేమాన్ని కూడా సమపాళ్లలో జరపాలన్న నిర్ణయానికి వచ్చారు. నిధులు పెద్దగా అందుబాటులో లేకపోయినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కొంత సానుకూలంగా వ్యవహరించడం, మద్దతుగా నిలుస్తుండం చంద్రబాబు ప్రభుత్వానికి కలిసి వచ్చే అంశంగా చూడాలి. రుణాల విషయంలోనూ, నిధుల మంజూరులోనూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎక్కువగా రాష్ట్రానికి విడుదల చేయడంలోనూ ఢిల్లీ పెద్దలసు సహకరిస్తుండటంతో చంద్రబాబు సంక్షేమానికి పెద్దపీట వేయాలని నిర్ణయించారు. ఇప్పటికే నాలుగు వేల రూపాయలు నెలకు పింఛను ఇస్తున్నారు. దివ్యాంగులకు ఆరువేల రూపాయల పింఛను నెలకు అందిస్తున్నారు. దీంతో పాటు కొత్తగా మరో ఆదేశం కూడా జారీ చేశారు. ఎవరైనా పింఛను తీసుకుంటూ ఆ ఇంట్లో పెద్ద మరణిస్తే వెంటనే వితంతు పింఛనును మంజూరు చేయాలని, ఆ నెలలో పింఛను మొత్తం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇది పేదకుటుంబాలలో పెద్దలను కోల్పోయిన వారికి ఎంతో ఊరట కల్గించే అంశంగానే చూడాలి. దీంతో పాటు సంక్రాంతి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ప్రవేశపెట్టాలన్న యోచనలో ఉన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినచంద్రబాబు వచ్చే నెలలో దీనికి సంబంధించిన కీలక ప్రకటన చేస్తారని తెలిసింది. వచ్చే నెలలో జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై ప్రకటన చేస్తారని తెలిసింది. ఇక రైతులకు పెట్టుబడి సాయాన్ని కూడా జనవరి నెలలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. ఇప్పటి వరకూ రైతులకు పెట్టుబడి సాయాన్ని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అందివ్వలేదు. ఎన్నికల్లో ఇచ్చినహామీల అమలులో భాగంగా ఎకరానికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు నాయుడు నాడు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి ఎంత ఖర్చవుతుంది? ఎంత నిధులు కావాలి? అన్న దానిపై అధికారులను చంద్రబాబు ఆదేశించినట్లు తెలిసింది.సంక్రాంతి నాటికి రైతుల పండగ రోజు ఈ పథకాన్నిఅమలు చేసే విధంగా చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. పీఎం కిసాన్ నిధులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం కూడా మిగిలిన నిధులను జమచేసి రైతుల ఖాతాల్లో జమచేయనుంది. ఇక మరో ముఖ్యమైన పథకం తల్లికి వందనం. దీనిని కూడా జనవరి నెలలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. మార్చి నెలతో విద్యాసంవత్సరం పూర్తవుతుంది. తిరిగి జూన్ నెల నుంచి కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తల్లికి వందనం కింద ప్రతి ఏడాది ఒక్కో విద్యార్థికి పదిహేను వేలు ఇస్తామని ప్రకటించింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి దీనిని కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను కూడా రూపొందించాలని, ఎంత మొత్తం ఖర్చవుతుందన్న వివరాలను తనకు అందివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మొత్తం మీద సంక్రాంతి నాటికి దాదాపు చాలా వరకూ ముఖ్యమైన పథకాలను అమలు చేసేందుకు అవసరమైన తేదీలను చంద్రబాబు ప్రకటించే అవకాశాలున్నాయి.

# మింగుడు పడని పవన్ వ్యవహారం

నెల్లూరు, డిసెంబర్ 5, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ ఎంట్రీ ఎలా జరిగినా గత ఎన్నికల్లో మాత్రం గ్రాండ్ వెల్ కమ్ జరిగిందనే చెప్పా?లి. జనసేన పార్టీ వంద శాత స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ గెలిచింది. అయితే పవన్ కల్యాణ్ రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టించాలనుకుంటున్నారు. తన,మన అనేది లేకుండా అవినీతికి తావివ్వని పాలన అందివ్వాలన్న ఆలోచనతో ఉన్నారు. ప్రత్యర్థులను ఒకవైపు కట్టడి చేస్తూనే కూటమి పార్టీలలో జరుగుతున్న తీరును కూడా ఎండగట్టేందుకు ఆయన ఏమాత్రం వెనకాడటం లేదు. కానీ పవన్ కల్యాణ్ చర్యలు కొందరు కూటమి నేతలకే రుచించడం లేదు. ప్రధానంగా టీడీపీ నేతలు పవన్ కల్యాణ్ ఇలా వ్యవహరిస్తే తమ పరిస్థితి ఏంటన్న భావనకు వచ్చారు. పవన్ కల్యాణ్ మొన్నటి వరకూ మౌనంగానే ఉన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, అటవీ శాఖలను ఏరి కోరి తీసుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆ శాఖలపై అధ్యయనం చేసిన తర్వాత రంగంలోకి దిగారు. తిరుపతిలో సనాతన ధర్మం అంటూ సభను ఏర్పాటు చేసి ఒకింత బీజేపీతో పాటు టీడీపీకి కూడా తన ఆలోచనలను చెప్పకనే చెప్పారు. తర్వాత కొద్దిరోజులు గ్యాప్ ఇచ్చి హోం శాఖపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హోంశాఖను తాను తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హోం శాఖ సరిగా పనిచేయడం లేదని ఆయనే విమర్శలు చేసి సొంత కూటమి ప్రభుత్వాన్నేఇరుకున పెట్టారు. అది ఏ ఉద్దేశ్యంతో చేసినా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని డ్యామేజి చేశాయి. అయినా చంద్రబాబు పవన్ కల్యాణ్ ను పిలిపించుకుని మాట్లాడారు. శాంతిభద్రతల సమస్యను సీరియస్ గా తీసుకున్న చంద్రబాబు వరసగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇలా మిత్రపక్షాలయిన వారికి కొంత ఇబ్బంది పెట్టినా పవన్ చేసిన పనికి ప్రత్యర్థులపై కేసులు నమోదవుతున్నాయని అని కొందరు సంతృప్తి చెందారు. తాజాగా కాకినాడ పోర్టుకు వెళ్లి హడావిడి చేసిన పవన్ కల్యాణ్ అక్కడ ఇంకా రేషన్ బియ్యం విదేశాలకు స్మగ్లింగ్ అవుతున్న విషయాన్ని బాహ్య ప్రపంచానికి తెలియపర్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలవుతుంది. పోలీసులు, అధికారులు కూటమి ప్రభుత్వం చెప్పినట్లు వినేవారే. కా?నీ పవన్ చేసిన హడావిడికి అది రివర్స్ లో ప్రభుత్వానికే డ్యామేజీ అయింది. రేషన్ బియ్యం పెద్దయెత్తున తరలిపోతున్నాయంటూ చేసిన కామెంట్స్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. రేషన్ మాఫియాను అరికడతామని ఆయన చెప్పినప్పటికీ ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అందరూ అనుకోవాల్సి ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని అంబటి రాంబాబు వంటి వారు పయ్యావుల కేశవ్ వియ్యంకుడే మాఫియాకు మార్గదర్శి అని అనడం కూడా మరింత రచ్చగా మారింది. చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని పవన్ కోరారని తెలిసింది. అధికారపార్టీలో కొన్ని తెలిసి చూసీ చూడనట్లు వెళ్లాలి. మరికొన్ని విషయాల్లో పట్టుబట్టాలి.కానీ పవన్ కల్యాణ్ మాత్రం తన, మన లేకుండా ఫైర్ అవుతుండటంతో కూటమి ప్రభుత్వానికే ఇబ్బందిగా మారిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అసలు పవన్ కల్యాణ్ బీజేపీ డైరెక్షన్ లో చేస్తున్నారా? అన్న అనుమానాలు కూడా కొందరిలో వ్యక్తమవుతున్నాయి. టీడీపీని బద్నాం చేయడానికి ఈ రకమైన ప్రయత్నాలు పవన్ చేస్తున్నారా? అన్న సందేహాలు కూడా తెలుగు తమ్ముళ్లు ఆఫ్ ది రికార్డులో అంటున్నట్లు తెలిసింది. కానీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలంటే పవన్ అవసరం కావాల్సి ఉండటంతో చంద్రబాబు కూడా ఉగ్గబట్టి పవన్ ను మెప్పించే ప్రయత్నమే చేస్తున్నారని అంటున్నారు. పవన్ కల్యాణ్ ను ఏమీ అనలేక, చంద్రబాబు తిరిగి టీడీపీ నేతలపై ఫైర్ అవుతూ తన ఫ్రష్టేషన్ ను తీర్చుకుంటున్నారని, పవన్ కల్యాణ్ ఇలా ఒక వే లేకుండా వెళుతుంటే, రాజకీయవ్యూహాలు లేకుండా అడుగులు వేస్తుంటే, మిత్ర పక్షాల ప్రయోజనాలు మర్చి అరుస్తుంటే మాత్రం డ్యామేజీ అయ్యేది మాత్రం కూటమి ప్రభుత్వమేనన్న వాదన మాత్రం బలంగా వినిపిస్తుంది.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం యాప్

వరంగల్, డిసెంబర్ 4, తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే దరఖాస్తులను కూడా స్వీకరించారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. అయితే లబ్ధిదారులను గుర్తించేందుకు సర్కార్ లోతుగా కసరత్తు చేస్తోంది.ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ లో లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంత వరకు వాడుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ స్కీమ్ అమలు కోసం ప్రత్యేకంగా యాప్ ను రూపొందించింది.ప్రభుత్వం నిర్ణయించటంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను అధికారులు సిద్ధం చేశారు;నిజామాబాద్, కొత్తగూడెం, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల్లో రెండేసి చొప్పున ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ యాప్ ద్వారా దరఖాస్తుదారుల వివరాలు కూడా సేకరించారు. ఇది విజయవంతం కావటంతో పూర్తిస్థాయిలో యాప్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు.ప్రస్తుతం తెలంగాణలో ఏడాది ప్రజాపాలన ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే రేపు ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ యాప్ అందుబాటులోకి రావటంతో ఇళ్ల మంజూరు, అర్హుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం అవుతుందని అధికారులు చెబుతున్నారుతొలి విడతలో భాగంగా సొంత స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఈ విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను ఇవ్వాలని సర్కార్ నిర్ణయించింది. ఇక ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులకు కూడా స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని,,,. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని కూడా దిశానిర్దేశం చేశారు.ఇక ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులకు కూడా స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని,,,. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని కూడా దిశానిర్దేశం చేశారు

# హైడ్రా... మరింత వేగంగా...

హైదరాబాద్, డిసెంబర్ 5 హైడ్రా.. ఈ పేరు వింటే చాలు హైదరాబాద్ నగరంలోని ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో తమవంతు ఎప్పుడొస్తుందోనంటూ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అయితే ఇన్నాళ్లూ ఫిర్యాదుల స్వీకరణ విషయంలో పరిమితంగా వ్యవహరించిన హైడ్రా త్వరలోనే నేరుగా సామాన్య ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ దిశగా ఈ మేరకు అడుగులు వేస్తోంది.నూతన సంవత్సరం 2025 ప్రారంభం నుంచి ప్రతి సోమవారం అర్జీలు స్వీకరించాలని నిర్ణయించింది. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో జనాల నుంచి ఫిర్యాదులు తీసుకోనుంది.

ఇందుకోసం గ్రీవెన్స్ డే ఏర్పాటు చేసి సీనియర్ అధికారులు అందుబాటులో ఉండేలా చూస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. చెరువులు, నాలాలు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల ఆక్రమణలపై ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తామని ఆయన వెల్లడించారు.సామాన్య జనాలే నేరుగా ఫిర్యాదులు చేసే అవకాశాన్ని హైడ్రా కల్పించడంతో ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా వెలుగులోకి వచ్చే ఆక్రమణలు కూడా పెరిగే ఛాన్స్ ఉంది. ఇంతకాలం జీహెచ్ఎంసీ, ఇతర ప్రభుత్వ విభాగాలు గుర్తించిన ఆక్రమణలు, అలాగే వాట్సప్, ఫోన్‌కాల్స్ ద్వారా హైడ్రా ఫిర్యాదులు స్వీకరించింది. పలుచోట్ల స్థానిక ప్రజలు కలిసికట్టుగా కూడా ఫిర్యాదులు చేశారు. అయితే ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో నేరుగా సామాన్యుల నుంచే ఫిర్యాదులు స్వీకరించాలని హైడా నిర్ణయించింది.కాగా ఇప్పటివరకు వాట్సప్, ఫోన్ కాల్స్ ద్వారా హైడ్రాకు వేలాది ఫిర్యాదులు అందాయి. వాటన్నింటిని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఆక్రమణలు తొలగిస్తోంది. స్థలాలను స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి అప్పగిస్తోంది. ప్రజల ఫిర్యాదులు కూడా ప్రారంభమైతే 2025లో హైడ్రా దూకుడు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది

# రెండు దేశాల మధ్య మరింత దూరం

బంగ్లాదేశ్, భారత్ మధ్య గ్యాప్ రోజు రోజుకూ ముదురుతోంది. బంగ్లాలో భారతీయులను, ముఖ్యంగా హిందూ మైనారిటీలకు వ్యతిరేకంగా ఘోరమైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఎప్పుడు ఏ హిందువుపై దాడి జరుగుతుందో.. ఏ హిందూ నాయకుడు అరెస్ట్ అవుతారో అనే ఆందోళన పెరుగుతోంది. దీనితో, అటు బంగ్లాదేశ్‌లోనే కాక భారత్‌లోనూ నిరసనలు పెరుగుతున్నాయి. త్రిపురలో బంగ్లాదేశీయులకు భోజనం, వైద్య సేవలు బంద్ అంటూ భారీ ర్యాలీలు జరుగుతున్నాయ్. మరోవైపు, బంగ్లా-భారత్‌తో సంబంధాల్లో మార్పు వచ్చిందనీ.. తిరిగి బలోపేతం చేస్తామంటూ రెండు దేశాలూ వ్యాఖ్యానిస్తున్నాయి.బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల నేపథ్యంలో రెండు దేశాల్లోనూ ఆందోళనలు పెరుగుతున్నాయ్. ఇటీవల, బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన గురువును పోలీసులు అరెస్ట్ చేయడంతో పరిస్థితుల మరింత దారుణంగా మారాయి. తర్వాత మరో హిందూ గురువును కూడా అరెస్ట్ చేసారు. దీనితో, బంగ్లాదేశ్‌లో, అసలు, తిలకం, కాషాయం వాడొద్దంటూ ఇస్కాన్ టెంపుల్, అక్కడి హిందువులకు సూచించే పరిస్థితి వచ్చింది.ఇటీవల, భారత ఏజెంట్ అంటూ ఒక జర్నలిస్ట్‌పై కూడా దాడి జరిగింది. బంగ్లాదేశ్‌కు వెళ్లే భారతీయ పర్యాటకులపై దాడులు జరుగుతున్నాయి. ఇటు, భారత్‌లో కూడా ఇలాంటి హైటెన్షన్ కొనసాగుతోంది. త్రిపురలో బంగ్లాదేశానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. త్రిపురలో బంగ్లాదేశీయులకు భోజనం, వైద్య సేవలు నిరాకరించాలని నిరసనకారులు పిలునిచ్చారు. అగర్తలలోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఇక, త్రిపురలో జరుగుతున్న బంగ్లా వ్యతిరేక కార్యక్రమాలు వెస్ట్ బెంగాల్‌లో కూడా మొదలైతే..? పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతుందనడంలో సందేహం లేదు.బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం దేశంలో హిందువులు, భారతీయుల భద్రత గురించి అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ, వారిపై దాడులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గత నెలలో, రాజధాని ఢాకాలో భారత పర్యాటకుడు సయన్ ఘోష్‌ను స్థానిక ప్రజలు దారుణంగా కొట్టారు. దాడి అనంతరం తాను ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు శ్యాంపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంటే.. పోలీసులు చర్య తీసుకోకపోగా.. బంగ్లాదేశ్‌కు రావడానికి గల కారణాలేంటంటూ ప్రశ్నించడం ప్రారంభించారని బాధితుడు ఘోష్ ఆరోపించారు.ఆ తర్వాత అగర్తల నుంచి కోల్‌కతా వెళ్తున్న బస్సుపై కూడా దాడి ఘటన వెలుగు చూసింది. బంగ్లాదేశ్‌లోని బ్రాహ్మణ బారియా జిల్లాలో అగర్తల నుంచి కోల్‌కతా వెళ్తున్న బస్సుపై దాడి జరిగింది. ఇలాంటి ఘటనలు చూస్తుంటే, భారతీయులకు బంగ్లాదేశ్ ఏ మాత్రం సురక్షితం కాదనే సందేహాలు వస్తున్నాయి.నవంబర్ 30న ప్రముఖ హిందూ మహిళా జర్నలిస్టుపై బంగ్లాదేశ్‌లో దాడి జరిగింది. బంగ్లాదేశ్‌ను భారత్‌లో భాగం చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపిస్తూ బంగ్లాదేశ్ సీనియర్ జర్నలిస్టు మున్నీ సాహాను అల్లరి గుంపు ఢాకాలో చుట్టుముట్టింది. సాహా ఒక భారతీయ ఏజెంట్ అనీ.. మాజీ ప్రధాని షేక్ హసీనాకు మద్దతుదారంటూ ఆమెను చుట్టుముట్టారు. ఆమెపై దుర్భాషలాడుతూ దాడికి చేసేందుకు ప్రయత్నించారు.చుట్టుపక్కల జనాలు మహిళా జర్నలిస్టుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తర్వాత, ఆమెను పోలీసులు తేజ్ గావ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ఆమెను అరెస్టు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, ఆమెను అరెస్టు చేయలేదని తర్వాతి రోజు బంగ్లాదేశ్ పోలీసులు వివరణ ఇచ్చారు. కాగా సాహాను వేధించిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వైరల్‌గా మారిన ఈ దాడి వీడియోలో.. 57 మంది ప్రాణాలు బలిగొన్న బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుకు సంబధించి ఆమె ప్రజలను తప్పుదారి పట్టించిందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, భారతదేశానికి రాజకీయ శరణార్థిగా వచ్చినప్పటి నుండీ ఆ దేశంలో భారత వ్యతిరేకత బహిర్గతమయ్యింది. ఆమెను భారత్, శరణార్థిగా కాకుండా, రాజకీయ శరణార్థిగానే ప్రకటించినా బంగ్లాదేశ్ నేతలు మాత్రం.. ఆమెను తమ దేశానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. అక్కడ కొన్ని వర్గాలను రెచ్చగొట్టి, భారత్‌కి వ్యతిరేకంగా నిరసనలు పురిగొల్పడాన్ని తరచూ ప్రయత్నిస్తూనే ఉన్నారు.ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశ ద్రోహిగా ప్రకటించడం దగ్గర నుండీ ఈ వివాదాలు మరింత తీవ్రం అయ్యాయి. ఈ క్రమంలోనే? బంగ్లాదేశ్ విద్యార్థులు.. బంగ్లాదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోకి వెళ్తూ.. ఆ సంస్థ గేటు దగ్గర నేలపై పరచి ఉన్న భారత జాతీయ జెండాను తొక్కుకుంటూ వెళ్తున్న దృశ్యం నవంబర్ 27న ఎక్స్‌లో ట్వీట్ చేయగా? సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరోవైపు, భారతదేశానికి చెందిన టీవీ ఛానళ్లపై నిషేధం విధించాలని కోరుతూ అక్కడి హైకోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. బంగ్లాదేశ్‌లోని సుప్రీంకోర్టు న్యాయవాది ఈ పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది.భారత టీవీ ఛానళ్లు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుష్ప్రచారం వల్ల రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల బంగ్లాదేశ్ సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లుతుందని వెల్లడించారు. ఈ పిటిషన్‌పై బంగ్లాదేశ్ హైకోర్టు వచ్చే వారం విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య భారత్‌లో కూడా బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు రేగాయి. బంగ్లాదేశ్‌లో హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్, అక్కడి హిందువులపై జరుగుతున్న దాడులపై త్రిపురలో నిరసన ర్యాలీ చేపట్టారు.త్రిపుర రాజధాని అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ వద్ద డిసెంబర్ 1న ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది నిరసనకారులు బంగ్లాదేశ్ ఎంబసీ ప్రాంగణంలోకి దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులతో పాటు.. భారతీయ జెండాను అగౌరవ పరిచినందుకు బంగ్లాదేశ్ నుండి వచ్చే అతిథులకు సేవలు నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు ఆల్ త్రిపుర హోటల్ ఠ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది.అలాగే, బంగ్లాదేశ్‌కు చెందిన రోగులకు ఇకపై వైద్య సేవలు అందించబోమని అగర్తలాలోని ఐఎల్ఎస్ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ ప్రకటించింది. బంగ్లాదేశ్ పౌరులకు సేవలను నిలిపివేయాలని అభ్యర్థిస్తూ స్థానిక సంస్థలు చేసిన ర్యాలీ తర్వాత ఈ ప్రకటన వచ్చింది. కోల్‌కతాలోని మానిక్‌టాలా ప్రాంతంలోని ఏఐ రే అనే మరో హాస్పిటల్ కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. బంగ్లాదేశ్ రోగులకు చికిత్సను నిరవధికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ త్రిపురలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాన్ని చుట్టుముట్టిన ఘటనను ఖండించింది. అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ ప్రాంగణంలో భద్రతను ఉల్లంఘించడం చాలా విచారకరమని తెలిపింది. దౌత్య, కాన్సులర్ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యంగా చేసుకోకూడదని పేర్కొంది. ఈ సంఘటన నేపథ్యంలో ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర డిప్యూటీ, అసిస్టెంట్ హైకమిషన్ల వద్ద భద్రతను పెంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.బంగ్లాదేశ్‌లో హిందువుల లక్ష్యంగా జరుగుతున్న దాడులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, ఆ దేశంలో మైనారిటీలపై పెరుగుతున్న హింసాత్మక సంఘటనలను కేవలం మీడియా అతిశయోక్తిగా అని కొట్టి పారేయలేమని కూడా భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఇక, ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. భారత్-బంగ్లాదేశ్ మధ్య గ్యాప్ అతకలేనంతగా మారుతుందేమో అనే సందేహాలు వస్తున్నయ్.

# పార్టీల మధ్య గీతం, తెలంగాణ తల్లి విగ్రహం లొల్లి

హైదరాబాద్, డిసెంబర్ 4, రాష్ట్రానికి అయినా రాష్ట్ర గీతం ఒకటే ఉంటుంది. ఆరాధించే తల్లి కూడా ఒకటే ఉంటుంది. కానీ తెలంగాణకు వచ్చేసరికి సీన్ మారుతోంది. మీ తల్లే మీదే..మా తల్లి మాదే. మీ గీతం మీదే..మా గీతం మాదే అన్నట్లుగా ఉంది పరిస్థితి. ప్రభుత్వం చెప్పిన మాట అపోజిషన్ వినదు. అప్పటి ప్రభుత్వం రూపొందించిన వాటిని ఇప్పటి ప్రభుత్వం ఒప్పుకోదు. దీంతో రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా లొల్లి కంటిన్యూ అవుతోంది. ఇంతకీ రెండు తల్లులు, రెండు రాష్ట్ర గీతాల లొల్లి పతాకస్థాయికి చేరిందితెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అయిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం..రాష్ట్ర చిహ్నం, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్‌పై టీఎస్ అని పెట్టేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ కథ మొదటికి వచ్చింది. అధికారి పార్టీ తెలంగాణ తల్లిని ఓ రూపంలో కొలుస్తుంటే..అపోజిషన్ బీఆర్ఎస్ తాము ముందుగా రూపొందించిన తెలంగాణ తల్లినే ఆరాధిస్తుంది. ఇక రాష్ట్ర గీతం పరిస్థితి కూడా అంతే. జయజయహే తెలంగాణ విషయంలోనూ ఎవరి గీతం వారిదే అన్నట్లు అయిపోయింది సిచ్యువేషన్.మీ బీఆర్ఎస్ తల్లి మీదే, మా కాంగ్రెస్ తల్లి మాదే అన్నట్లుగా మరో తెలంగాణ తల్లి విగ్రహం సిద్ధం చేయిస్తున్నారు సీఎం రేవంత్. కేసీఆర్ తయారు చేయించిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఆయన కూతురు కల్వకుంట్ల కవిత పోలికలు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి విమర్శించే వారు. తెలంగాణ తల్లి అంటే గడిలో ఉండే రాణీగారు కారని, రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ప్రతీకగా ఉండాలంటూ చెప్పుకొచ్చారు. అప్పుడు మాట్లాడినట్లుగానే ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మారుస్తున్నారు. డిసెంబర్ 9న సెక్రటేరియట్‌లో కొత్త రూపంలో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. ఇప్పటికే విగ్రహ తయారీ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లు తెలుస్తోందితెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్న రేవంత్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తున్నారు గులాబీ నేతలు. కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ విగ్రహాన్ని మారుస్తున్నారని మండిపడుతున్నారు. కొత్త తెలంగాణ విగ్రహంలో సోనియా గాంధీ రూపం కనిపిస్తోందని విమర్శిస్తోంది బీఆర్ఎస్. ఈ క్రమంలోనే డిసెంబర్ 9న కొత్త రూపంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టబోతున్నారు సీఎం రేవంత్. బీఆర్ఎస్ మాత్రం తాము మొదటి నుంచి ఆరాధిస్తున్న తెలంగాణ విగ్రహ రూపాన్నే అదే రోజు మేడ్చల్‌లో ఏర్పాటు చేస్తామంటోంది. ఇలా ఎవరి తల్లి వారిదే అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో రూపొందించి తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ సర్కార్ ఒప్పుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేస్తున్న కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని బీఆర్ఎస్ ఒప్పుకోవడం లేదు. ఇలా ఎవరికి తోచినట్లుగా వారు తెలంగాణ తల్లిని ఆరాధిస్తున్నారు.రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ విషయంలోనూ ఇదే రచ్చ జరుగుతోంది. పాత పాటనే తమ పార్టీ సమావేశాల్లో ఆలపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. కాంగ్రెస్ నేతలు మాత్రం తాము అధికారంలోకి వచ్చాక మార్చిన గీతాన్ని ఫాలో అవుతున్నారు. వాహనాల నెంబర్ల ప్లేట్‌పై టీఎస్, టీజీ విషయంలోనూ ఎవరూ తగ్గడం లేదు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం మార్చినప్పుడు కూడా బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా ఎవరూ తగ్గడం లేదు. పదేళ్లు ఓ రూపంలో తెలంగాణ తల్లిని, గీతాన్ని ఆలపించిన జనాలకు ఇప్పుడు కొత్త తల్లి, కొత్త గీతం అందుబాటులోకి తేవడం ఏంటన్న చర్చ తెరమీదకు వస్తోంది. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా తెలంగాణ తల్లి, రాష్ట్ర గీతం మీద ఈ పంచాయితీ ఏంటని ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలకు పోయి రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడుతున్నారు ఉద్యమకారులు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్ల పాలన పూర్తయ్యాక..ఇప్పుడు ఎవరి తల్లి వారిదే..ఎవరి గీతం వారిదే అని నడుచుకుంటూ వెళ్తే ఎలా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఊరూరా పాత తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటని అడుగుతున్నారు. ఏ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఫాలో కావాలి..ఏ గీతాన్ని ఆలపించాలో సాధారణ ప్రజలకు అర్థం కావట్లేదని..ఈ కన్ఫ్యూజన్‌కు ఎండ్ కార్డ్ వేయాలని కోరుతున్నారు. తెలంగాణ తల్లి, రాష్ట్ర గీతంపై అధికార, విపక్షాల పట్టుదలలు ఎంతవరకు వెళ్తాయో చూడాలి మరి.

# ట్రంప్ కేబినెట్ లో భారత్ మూలాల వారికి ప్రాధాన్యం

వాషింగ్టన్, డిసెంబర్ 5, (న్యూస్ పల్స్) అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ 300లకుపైగా ఎలక్టోరల్ ఓట్లు సాధించి ఎన్నికయ్యారు. ఆయన పార్టీ రిపబ్లికన్ కూడా యూఎస్ కాంగ్రెస్‌లో ఘన విజయం సాధించింది. యూఎస్ కాంగ్రెస్ అంటే భారత పార్లమెంటు లాంటిది. ఇందులో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటింస్, సెనెట్ ఉంటాయి. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ అంటే లోక్‌సభ లాంటింది. సెనెట్ అంటే రాజ్య సభ లాంటింది. లోక్‌సభ లాంటి హౌస్‌ఆఫ్ రిప్రజెంటేవీస్ 300లకుపైగా గెలుచింది రిపబ్లికన్ పార్టీ. ఈ నేపథ్యంలో ట్రంప్ బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ట్రంప్ తన ప్రభుత్వంలోని కీలక పదవులను భర్తీ చేస్తున్నారు. ఇందులో భారత్‌తో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న నలుగురికి కీలక బాధ్యతలు అప్పగించారు.

ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా?

గుజరాత్ మూలాలు ఉన్న కశ్యప్‌ను ట్రంప్ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్‌గా భారత సంతతి అమెరికన్ అయిన కశ్యప్‌ను ఎంపిక చేశారు. ఆయన అమెరికాలో క్యాష్ పటేల్‌గా గుర్తింపు పొందారు. కాష్ పలేట్ తల్లిదండ్రులు మొదట ఉగాండడాలో ఉండేవారు. అక్కడ ఈడీ అమీన్ పాలనలో ప్రబలిన అరాచకాలను భరించలేక 1970లో అమెరికాలోని లాంగ్ ఐలాండ్‌లో స్థిరపడ్డారు. కాష్ పటేల్ 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో జన్మించారు. 2005లో పేస్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా నుంచి జ్యూరిస్ డాక్టర్(టీచర్ ఆఫ్ లా) పొందారు. అనంతరం ఫ్లోరిడాలో ఎనిమిదేళ్లు పబ్లిక్ డిఫెండర్‌గా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, హత్య, మారణాయుధాలకు సంబంధించిన నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2014లో అమెరికా న్యాయ శాఖ జాతీయ భ్రదతా విభాగంలో ట్రయల్ అటార్నీగా చేరారు. ఆ సమయంలోనే జాయింట్ స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్‌కు సేవలందించారు. 2017లో హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీలో ఉగ్రవాద నిరోధక విభాగంలో సీనియర్ కౌనిసల్‌గా నియమితులయ్యారు. హౌస్ పర్మినెంట్ సెలక్ట్ కమిటీలో స్టాఫర్‌గా పనిచేశారు. ఆసమయంలోనే ట్రంప్ దృష్టిలో పడ్డారు. ఆయన బృందలో చేరారు. 2016 ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు వీలుగా రష్యా జోక్యం చేసుకుందన్న ఆరోపణలపై జరిపిన దర్యాప్తును రిపబ్లికన్ల తరఫున వ్యతిరేకించడంలో కీలకంగా వ్యవహరించారు. ట్రంప్‌పై బైడెన్ సర్కార్ తీరును నిరసిస్తూ గవర్నమెంట్ గ్యాంగ్‌స్టర్స్ అనే పుస్తకాన్ని ట్రంప్ సింహంగా చిత్రీకరించి ద ప్లాట్ ఎగైనెస్ట్ ద కింగ్ అనే పుస్తకాన్ని రాశారు. ట్రంప్ గత ఎన్నికల్లో ఓడిపోయినా ఆయనతోనే ఉన్నారు.

డోజ్ కో చైర్మన్‌గా రామస్వామి..

భారతీయ సంతతికి చెందిన వ్యక్తి వివేక్ రామస్వామి.



తమిళనాకుడు చెందిన ఈయన అమెరికన్ వ్యాపారవేత్త, రచయిత, మరియు రాజకీయ వ్యక్తి. అతడు 1985లో అమెరికాలో జన్మించాడు, కానీ ఆయన భారతీయ వంశానుబంధం కలిగి ఉంటారు. ఆయన తల్లిదండ్రులు భారతదేశం నుండి అమెరికా వచ్చినవారు. వివేక్ రామస్వామి రావుట్ సైన్సెస్ అనే జీవవైవిధ్య మరియు బయోఫార్మస్యూటికల్ సంస్థను స్థాపించారు, ఇది వైద్య పరిశోధన మరియు ఔషధాల అభివృద్ధిలో నిపుణమైన సంస్థ. అంతేకాక, ఆయన 2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల వరవార్థి కోసం తన పేరును ముందుకు పెట్టాడు. వేక్, ఇన్‌క్ అనే పుస్తకాలు రాశాడు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిగా పోటీ పడ్డారు. అయితే హిందువు అయిన వివేక్‌కు రిపబ్లికన్లు మద్దతు ఇవ్వలేదు. దీంతో ఆయన పోటీ నుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతు ఇచ్చారు. దీంతో ఉపాధ్యక్షుడు అవుతారని భావించారు. కానీ ఆ పదవి రాకపోయినా కీలకమైన కొత్త పోస్టును సృష్టించి ఆ బాధ్యతను ప్రపంచ కుబేరడు ఎలాన్ మస్క్‌తో కలిసి అప్పగించారు. డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్) కో చైర్మన్‌గా నియమించారు. కొత్త ప్రభుత్వంలో డోజ్ చాలా కీలకం. ప్రభుత్వ వృథాను ఇది నియత్రిస్తుంది.

డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్..

తులసి గబ్బార్డ్ అమెరికన్ రాజకీయ నాయకురాలు. ఈమెకు భారతీయురాలు కాదు. కానీ, ఈమె తల్లిదండ్రులు హిందూ మతం స్వీకరించారు. అందుకే ఆమెకు తులసీ అని పేరు పెట్టారు. హవాయ్ రాష్ట్రం నుండి అమెరికా ప్రతినిధి సభకు ఎన్నికైనవారు. ఆమె 1981లో అమెరికాలో జన్మించారు. తులసి గబ్బార్డ్‌ను ప్రత్యేకంగా ఆమె రాజకీయ ప్రయాణం, మరియు అమెరికాలోని వైవిధ్యమైన సమాజాల పట్ల ఆమె దృష్టితో గుర్తిస్తారు. తులసి గబ్బార్డ్ 2013 నుండి 2021 వరకు అమెరికా హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్ (ప్రతినిధి సభ) సభ్యురాలిగా పనిచేశారు. తాజాగా మరోమారు ఎన్నికయ్యారు. ఆమె డెమొక్రటిక్ పార్టీకి చెందినవారు కాగా, తన రాజకీయ మార్గదర్శకతలో కొన్ని విశేషమైన ఆలోచనలు మరియు మార్గాలను ప్రదర్శించారు. ముఖ్యంగా, ఆమె విదేశాంగ విధానాలు మరియు సామాజిక సమస్యలపై తన స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే ఎన్నిల ముందు డెమొక్రటిక్ పార్టీని వీడి ట్రంప్‌కు మద్దతు తెలిపారు. దీంతో ట్రంప్ ఇప్పుడు డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటలిజెన్స్‌గా నియమించారు.

ఉపాధ్యక్షుడు..

అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈయన కూడా భారతీయుడు కాదు. కానీ, భారత సంతతికి చెందిన చిలుకూరి ఉష భర్త, ఆమె ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు. వివేక్ రామస్వామి, చిలుకూరి ఉశ, జేడీ వాన్స్ అక్కడ ఒకే యూనివర్సిటీలో లా చేశారు. ఈ మసయంలోనే వీరు పరిచయం. ఉష, జేడీ వాన్స్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వాన్స్ దిగువ మధ్య తరగతికి చెందిన వ్యక్తి. ఇతను రచయిత. జేడీ వాన్స్ పూర్తి పేరు జేమ్స్ డ్యాన్ వాన్స్ 1984లో అమెరికాలో జన్మించాడు. హిల్‌బిల్లీ ఈగల్లీ అనే పుస్తకంతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. ఈ పుస్తకం, వాణిజ్యంగా విజయవంతంగా ఉన్నప్పటికీ, వాడు తన వృద్ధి చెందిన ఆప్లిచినా ప్రాంతంలోని తన అనుభవాలను మరియు సామాజిక. ఆర్థిక పరిస్థితులను వివరించాడు. ఈ పుస్తకం ఆధారంగా 2020లో ఒక సినిమా కూడా రూపొందించబడింది. వాన్స్ 2022లో ఒహియో రాష్ట్రం నుండి సెనెటరాగా పోటీ చేసి గెలిచారు. అతను రిపబ్లికన్ పార్టీ సభ్యుడిగా పనిచేస్తున్నాడు. అనూహ్యంగా రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యాడు.

# ఉమ్మడి ఖమ్మంలో దారులు మూసుకుపోయినట్టేనా

ఖమ్మం, డిసెంబర్ 5, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ పార్టీ ఇంత వరకు గెలవలేదు ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికలలో కారు పార్టీకి అక్కడ విజయం దక్కలేదు .. అయితే 2014 ఎన్నికల్లో వైసీపీ నుండి గెలిచిన తాటి వెంకటేశ్వర్లు. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి గెలిచిన మెచ్చా నాగేశ్వరరావులు తర్వాత పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆ పార్టీ ఎమ్మెల్యేలుగా కొనసాగారు. పార్టీ పిరాయించిన తాటి వెంకటేశ్వర్లుని 2018లో మెచ్చా నాగేశ్వరరావు ఓడిస్తే.. 2023లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన మెచ్చా నాగేశ్వరరావును ఓటర్లు ఓడించి ఇంటికి పంపించారు.అలాంటి అశ్వారావుపేట నియోజకవర్గంలో ఆ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న అంతర్గత పోరు గులాబీ కేడర్‌ని తీవ్ర గందరగోళంలోకి నెడుతోందంట. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్న తాటి వెంకటేశ్వర్లు ? జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావులను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు ?తాను ఎన్నికల్లో ప్రచారం చేయకుండా ఉంటే గత ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావుకు డిపాజిట్లు కూడా వచ్చేవి కావని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. నాగేశ్వరరావు ఇటీవల నియోజకవర్గంలోని మామిడి తోటలో తనకు సమాచారం లేకుండా రేగా కాంతారావుతో సమావేశం ఏర్పాటు చేయడంపై తాటి వెంకటేశ్వర్లు గుర్రుగా ఉన్నారంట. దానిపై తన మనసులో ఉన్న బాధను ఆయన తన అనుచరుల ముందు ఏకరువు పెడుతున్నారంట.నియోజకవర్గంలో ఇలాంటి తోట రాజకీయాలు మానుకొవాలని తాటి వెంకటేశ్వర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఘాటుగానే విమర్శించటంతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు రోడ్డున పడ్డట్లైంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీని ముందుండి నడిపించాల్సిన ఇద్దరు నాయకులు ఇలా ఇంచార్జ్ పదవి కోసం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ పార్టీ పరువును కాస్త బజారు కీడుస్తూన్నారంటూ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.వాస్తవానికి గత ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తనకు తానే పార్టీ ఇంచార్జ్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. ఇదే తాజాగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య చిచ్చుకు కారణంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఒకరినొకరు విమర్శించుకుంటూ పార్టీ పరువును బజారుకిడిస్తున్నారనే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో వాస్తవానికి ఈ ఇద్దరి నేతల మధ్య వైరం ఈ నాటిది కాదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుండి తాటి వెంకటేశ్వర్లు. తెలుగుదేశం పార్టీ నుండి మెచ్చా నాగేశ్వరావు పోటీ చేయగా తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.గెలిచిన ఆరు నెలల్లోనే తాటి వెంకటేశ్వర్లు అధికారం చేపట్టిన గులాబీ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు పోటీ చేస్తే.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరావు పోటీచేసి విజయం సాధించారు. అయితే మెచ్చా నాగేశ్వరరావు కూడా మారిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. అప్పటినుండి ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలు ఒకే పార్టీలో కొనసాగుతూ ఉన్నప్పటికీ అంతర్గతంగా వైరం కొనసాగుతూనే ఉంది.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమి తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గులాబీ పార్టీ ఇన్చార్జిలుగా ఎవరిని నియమించలేదు. కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అశ్వరావుపేట ఇన్చార్జ్‌గా ఎవరినీ నియమించలేదని పదపదే ప్రకటిస్తున్నారు . అయితే మెచ్చా నాగేశ్వరావు మాత్రం తానే ఇన్చార్జి అంటూ పార్టీ కార్యక్రమాలు చేస్తుండటం వాటికి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మద్దతు ఇస్తుండటం. పార్టీ కార్యక్రమాలపై సమాచారం ఇవ్వకపోవటం పట్ల తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.ఇటీవల మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షతన రాగా కాంతారావు దమ్మపేట మండలంలో పర్యటించారు..ఈ పర్యటనలో భాగంగా మెచ్చా నాగేశ్వరావుకు చెందిన ఓ కొబ్బరి తోటలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన సున్నం నాగమణి, భూక్యా ప్రసాద్, తాటి వెంకటేశ్వర్లు వంటి ముఖ్యనేతలకు సమాచారం అందలేదు..దీనితో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దమ్మపేట మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరావుల పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మెచ్చా నాగేశ్వరావు మామిడి, కొబ్బరి తోట రాజకీయాల మానుకోవాలని , పార్టీలో అందర్నీ కలుపుకుని పోవాలని హితవు పలుకుతూ మాట్లాడారు. ఒక దశలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోయుంటే కనీసం బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కేవి కావన్నారు. అలానే రేగా కాంతారావు రాజకీయాల్లో తనకంటే జూనియర్ అని, తాను బూర్గంపాడు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రేగా కాంతారావు పీఈటీ గా పనిచేస్తూ సెల్యూట్ కొట్టేవాడని అన్నారు.. జిల్లా అధ్యక్షుడిగా పనితీరు మార్చుకొకపోతే తనదారి తాను చూసుకుంటాననీ హెచ్చరికలు జారీ చేశారు. తాటి వెంకటేశ్వర్లు విమర్శల పై స్పందించిన రేగా కాంతారావు పార్టీలో ఉండటం ఇష్టం లేనివారే ఇలా మాట్లాడతారని యద్దేవా చేశారు. దాంతో ఇన్‌డైరెక్ట్‌గా తాటి వెంకటేశ్వర్లును పార్టీలో నుంచి పొమ్మని చెప్పినట్లైందన్న ప్రచారం జరుగుతుంది. రేగా కాంతారావు ఇలా స్పందించడానికి అసలు కారణం వేరే వుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తుండటంతో ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ కోర్టుకెక్కింది. ఆ స్థానానికి తిరిగి ఉపఎన్నిక వస్తుందేమోనని ఆశలు పెట్టుకున్న రేగా కాంతారావు,, భద్రాచలం నుండి పోటీ చేయాలని భావించారంట..అయితే తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట కాదంటే భద్రాచలానికి అయినా ఇన్చార్జిగా నియమించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతుండటంతో.. తన ఉనికికే ప్రమాదం వస్తుందని గ్రహించిన రేగా కాంతారావు ఆయన్ని టార్గెట్ చేస్తున్నారంట.జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ తుడిచిపెట్టుకొని పోవటంతో పార్టీని ముందుకు నడిపే నాథుడే కరువయ్యాడు. ఓ పక్క పార్టీ కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులే కరువయ్యారంటున్నారు. పార్టీలో వున్న అరకొర నేతలు పక్క పార్టీల వైపు చూస్తున్నారు.. ఇలాంటి దయనీయ స్థితిలో ఉన్న పార్టీలో ఆ ముగ్గురి మధ్య నడుస్తున్న మూడుముక్కలాట పార్టీ వర్గాలకు అంతుపట్టకుండా తయారవుతుందంట.

## కవిత చేతికి పార్టీ పగ్గాలు...

హైదరాబాద్, డిసెంబర్ 5, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తర్వాత ఆ పార్టీ పగ్గాలు ఎవరు తీసుకుంటున్నారు? తొలుత కేటీఆర్‌కే పగ్గాలు అందుకుంటారని నేతలు భావించారు. ఈలోగా కవిత తెరపైకి రావడానికి కారణాలేంటి? అధినేత ఆలోచన ప్రకారమే అంతా జరుగుతున్నట్లు పార్టీ వర్గాలు బలంగా చెబుతున్నాయి.అధికారం పోయిన తర్వాత కారులో భారీగా కుదుపులు మొదలయ్యాయి. ఓ వైపు నేతలు వలసలు.. మరోవైపు లీడర్ షిప్ కోసం ఎత్తుకు పైఎత్తులు తీవ్రమయ్యాయి. కాంగ్రెస్ సర్కార్‌ని ఎదుర్కోవాలంటే కేటీఆర్ బెటరని భావించారు పెద్దాయనకేటీఆర్ రంగంలోకి దిగేశారు.. ప్రతీ విషయాన్ని భూతద్దంతో చూపించే ప్రయత్నం చేశారు. ఈలోగా ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పేరు వచ్చినట్టు ప్రచారం సాగింది. అదే క్రమంలో ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై వర్కింగ్ ప్రెసిడెంట్ మెడకు చుట్టుకోవడం, ఆపై కేసు నమోదు కావడం జరిగిపోయింది.ప్రస్తుతం ఆ కేసుకు సంబంధించి దర్యాప్తు లోతుగా జరుగుతోంది. రేపో మాపో కేటీఆర్ అరెస్ట్ కావడం ఖాయమంటూ ప్రచారం సాగింది. ఒకవేళ కేటీఆర్ అరెస్టయితే పార్టీ పగ్గాలు ఎవరు చేపట్టాలనే దానిపై కేసీఆర్ మల్లగుల్లాలు పడ్డారట. హరీష్‌రావుకి పగ్గాలు అప్పగించేందుకు కేటీఆర్, కవిత మొగ్గు చూలేదని గుసగుసలు.పార్టీ పగ్గాలు కొద్దిరోజులపాటు కవితకు ఇస్తే బెటరని కేటీఆర్, కేసీఆర్ చర్చించుకున్నా రట. ఆ తర్వాత ఆమె పేరు తెరపైకి రావడం, ఆపై తెలంగాణ జాగృతి సభ్యులతో సమావేశం కావడం చకచకా జరిగిపోయాయి. ఐదురోజులపాటు ఉమ్మడి జిల్లాల నేతలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు కవిత. పార్టీలో జరుగుతున్న పరిణామాలను హరీష్‌రావు వర్గీయులు గమనిస్తున్నారు. అయితే మంగళవారం చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో హరీష్‌రావుపై కేసు నమోదు చేయడం చకచకా జరిగిపోయింది. దీంతో కవితమ్మకు లైన్ క్లియర్ అయ్యింది.ఈ క్రమంలో కేసీఆర్ తన కూతురుకు కొన్ని సలహాలు, సూచనలు చేశారట. దాని ప్రకారమే అడుగులు వేస్తోందామె. రేవంత్ సర్కార్ ఏడాది సందర్భంగా బీఆర్ఎస్‌లో చాలానే మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సరిగ్గా ఏడాదిపాటు పార్టీని నడిపించిన కేటీఆర్.. ఇప్పుడు దూరంగా ఉన్నారు.పార్టీ పగ్గాలు కవిత చేతికి వచ్చాయి. ఈమె కూడా ఏడాది పాటు కొనసాగుతారా? మధ్యలో మళ్లీ ఏమైనా మార్పులు జరుగుతాయా? అన్న ప్రశ్నలు గులాబీ శ్రేణుల్లో మొదలైపోయింది. పార్టీలో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలపై గులాబీ నేతలు గమనిస్తున్నారు.

## జిల్లాల్లో అంతర్ పంటగా గంజాయి...

అదిలాబాద్. డిసెంబర్ 5, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు జోరుగా సాగుతుంది. ఇందుకు సంబంధించి పక్కా సమాచారం అందటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఏజెన్సీ ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టి.. నిందితులను కటకటాల్లోకి పంపుతున్నారు. రవాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో, అటవీ పరిసర ప్రాంతాల్లో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.ఈ క్రమంలో జిల్లా పోలీసులు అప్రమత్తయ్యారు. పక్కా సమాచారంతో గంజాయి క్షేత్రాలపై దాడులు చేపట్టారు. ఇంటెలిజెన్సీ నిఘా నివేదిక ప్రకారం? ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. కొందరు ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో నేరుగా పోలీసులే రంగంలోకి దిగారు. విస్తృతంగా దాడులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే? చాలా ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు.కడెం, పెంబి దస్తురాబాద్ పరిధిలోని మారుమూల గిరిజన గూడాల్లో గంజాయి సాగు ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు దాడుల్లో తేలింది. దట్టమైన అడవిగా పేరు గాంచిన అల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో కొందరు పోడు వ్యవసాయం చేస్తున్నారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ఏరియాగా కూడా గుర్తింపు పొందింది. అయితే ఇక్కడ నివాసం ఉంటున్న కొందరు? గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కంది పంటను పోలి ఉండే గంజాయి మొలకల ద్వారా దందాను కొనసాగిస్తున్నారు.నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి శర్మల ఆధ్వర్యంలో స్వయంగా పోలీసులు సోదాలు నిర్వహించారు. అల్లంపల్లి అటవీ పరిధిలోని మంగల్ సింగ్ తాండ, బాబా నాయక్ తండా మధ్య ఉన్న దట్టమైన అడవుల్లో తనిఖీలు చేపట్టారు. ఇక్కడ అంతు చిక్కని రీతిలో పోలీసులకు 70 లక్షలకు పైగా విలువైన గంజాయి పట్టుబడింది. ప్రధాన సూత్రదారులను ఆరుగురిని అరెస్టుచేశారు. గత ఏడాది కడెం మండలం ఇస్లాంపూర్ ప్రాంతంలో భారీ ఎత్తున పంట సాగు చేస్తున్న గంజాయి మొక్కలను పోలీసులు ధ్వంసం చేశారు.గంజాయి సాగు పెద్దు ఎత్తున ఉన్నప్పటికీ అబ్కారీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. మొక్కుబడిగా కొన్నిచోట్ల సోదాలు చేస్తూ? నిందితులను అరెస్టు చేసిచేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. గంజాయికి బానిస అవుతూ యువత పక్కదారే పట్టే అవకాశాలు ఉన్నాయని? ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.గంజాయి సాగుతో పాటు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. ఇటీవలే పలుచోట్ల జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయిని పట్టుకున్నామని చెప్పారు. యువతను పెడదోవ పట్టకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి

హైదరాబాద్, డిసెంబర్ 5, రేవంత్ సర్కార్‌లోని కొందరు అధికారుల్లో ఒకరు ఈస్ట్ అంటే మరొకరు వెస్ట్ అంటున్నారట. ప్రభుత్వం ఒకటి చెప్తే తామొకటి చేస్తున్నారట. ఇన్నాళ్లు చూస్తూ వదిలేసిన సీఎం..వన్ ఇయర్ ప్రోగ్రెస్ రిపోర్ట్ చూశాక..కొందరు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నారట.ప్రతి చిన్న విషయానికి తాను చెప్తే తప్ప పనిచేయడం లేదని పలువురు ఎయాల పనితీరుపై గుర్రుగా ఉన్నారట సీఎం. ఇక చేసేదేం లేదు ప్రక్షాళన చేపడుదామని ఫిక్స్ అయిపోయారట. కీలక శాఖల్లో ఉన్నత హోదాల్లో ఉండి సరిగ్గా పనిచేయని అధికారులను మార్చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.వాళ్ల పొజిషన్‌లో ఎవరినీ తీసుకోవాలో కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అంతా అనుకున్నట్లు జరిగితే ఈ పది రోజుల్లోనే సెక్రటేరియట్‌లోని కీలక శాఖల అధికారుల మార్పులు, చేర్పులు ఉంటాయంటున్నారు. ఈ నేపథ్యంలో ఏ అధికారికి ఏం పోస్ట్ దక్కబోతుంది.? ఇప్పుడున్న పోస్ట్ కంటే తక్కువ పోస్ట్‌కు వెళ్లేదెవరు.? ఏ అధికారి అందలమెక్కబోతున్నారు.? లూప్ లైన్‌లోకి వెళ్లేదెవరనే చర్చ సెక్రటేరియట్‌లో హాట్ టాపిక్ మారిందిసమీక్షల్లో సీఎం ఓ డైరెక్షన్‌లో ఆర్డర్స్ ఇస్తే ఔట్ పుట్ మాత్రం ఇంకోలా వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. ప్రభుత్వంపై ప్రజల్లో అనుకున్నంత సానుకూలత లేకపోవడానికి అధికారుల తీరే కారణమన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ హయాంలో పనిచేసినట్లు పలువురు అధికారులు సమర్థవంతంగా పనిచేయడం లేదన్న టాక్ వినిపిస్తోంది. సీఎంవోతో పాటు పలు శాఖల్లో ఉన్నతాధికారులు సమర్థవంతంగా పనిచేయడం లేదట. ఏదైనా అడిగితే ఏదో కారణం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఇదే సీఎం రేవంత్ రెడ్డికి ఆగ్రహం తెప్పించిందంటున్నారు. అందుకే అందరినీ మార్చేయండి..పనిచేసే వాళ్లనే కీలక శాఖల్లో పెట్టండి అంటూ ఆర్డర్స్ ఇచ్చేశారట ముఖ్యమంత్రి.ప్రభుత్వం ఆదాయం పెంచే మార్గాలపై అధికారులు దృష్టి పెట్టడం లేదట. కొత్తగా ఆదాయం పెంపు సంగతి పక్కన పెడితే..రెగ్యులర్‌గా ప్రభుత్వానికి వచ్చే ఆదాయమే పడిపోయిందట. అయినా అధికారుల్లో చలనం కనిపించడం లేదని ప్రభుత్వ పెద్దలు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ ఫ్యాక్టరీ వివాదం విషయంలో కూడా అధికారులు ప్రభుత్వాన్ని ముందే అలర్ట్ చేయలేదంటున్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం.కానీ ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా స్థానికులతో కలిసి ఉద్యమం చేసింది అదే బీఆర్ఎస్ పార్టీ. కానీ ఈ విషయాలను ఉన్నతాధికారులెవరు ప్రభుత్వం దృష్టికి తీసుకురాలేదట. దీంతో చివరికి ఇథనాల్ ఫ్యాకరీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అధికారులు పట్టనట్లు వ్యవహరించడం వల్లే..ప్రభుత్వం బద్నాం కావాల్సి వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు.ఇక లగచర్ల ఘటన కూడా అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందన్న టాక్ వినిపిస్తోంది. భూసేకరణ విషయంలో ముందుచూపుతో వ్యవహరించకుండా..కలెక్టర్‌పై దాడి జరిగే వరకు వ్యవహారం వెళ్లింది. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని, ముందస్తు ప్రణాళికతో వ్యవహరించి ఉంటే సర్కార్ వెనకడుగు వేయాల్సి వచ్చేది కాదంటున్నారు.ఇదే క్రమంలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ విషయంలోనూ అధికారుల నిర్లక్ష్యం ఉందన్న అభిప్రాయంలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారట. ఒక ఘటన జరగ్గానే వెంటనే రియాక్ట్ అయి చర్యలు తీసుకుంటే ఇష్యూ పెద్దది అయ్యేది కాదని..కానీ తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరించడం వల్లే పరిస్థితి చేయిదాటిపోయే వరకు వచ్చిందంటున్నారు. వీటన్నింటికీ ప్రభుత్వ నిర్ణయాలు ఓ కారణమైతే..అధికారుల పనితీరు సరిగ్గా లేకపోవడమే కారణమన్న టాక్ వినిపిస్తోంది.ఇప్పటివరకు జరిగిన డ్యామేజ్ జరిగిపోయింది. ఇక రెండో ఏడాదిలో అయినా అన్ని లక్ష్యాలను సాధించాలని ఫిక్స్ అయిపోయిందట రేవంత్ సర్కార్. అందుకే బాధ్యతాయుతంగా పనిచేయని అధికారులను ఉపేక్షించొద్దని..ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చుకునే బదులు..మరో అధికారితో పనిచక్కబెట్టుకోవాలని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. ఏ అధికారి బదిలీ అవుతారో..ఎవరికి లూప్ లైనే దిక్కవుతుందో చూడాలి మరి.

## మేడారంలో ఏం జరుగుతోంది...
## వరుస సంఘటనలతో భయం..భయం

వరంగల్, డిసెంబర్ 5, రుసగా పూజారులు చనిపోయారు. నెలల వ్యవధిలోనే ప్రాణాలు విడిచారు. దాన్ని మర్చిపోకముందే హోరుమంటూ సుడిగాలి వచ్చింది. వేలాది వృక్షాలను నేలమట్టం చేసింది. ఇది జరిగిన కొద్ది రోజులకే భూకంపం వచ్చింది. వీటన్నింటికీ మేడారం, దాని చుట్టుపక్కల ప్రాంతాలు కేంద్రం కావడం కలకలం రేపుతోంది. చూస్తుంటే ప్రకృతి ఏదో మనకు చెప్పాలని చూస్తోంది.ఒక ఘటన జరిగితే ఈ యాదృచ్ఛికమంటాం.. మరోసారి జరిగితే దురదృష్టం అంటాం. ఇంకోసారి జరిగితే దారుణం అంటాం. ఇప్పుడు మేడారం విషయంలోనూ అదే జరుగుతోంది.. దట్టమైన అడవికి కేంద్రంగా.. సమ్మక్క సారలమ్మ కు విడిదిగా మేడారం ఉంది. ఈ మేడారం లో రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరి నెలలో జాతర జరుగుతుంది.. ఇది ఆసియా ఖండంలోనే అత్యంత పెద్దదైన గిరిజన జాతర. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు వస్తుంటారు. దీనిని తెలంగాణ కుంభమేళాగా పేర్కొంటారు. అటువంటి ఈ ప్రాంతంలో మేడారం జాతరను గిరిజన పూజారులు దగ్గరుండి నిర్వహిస్తారు. వారి పూజా విధానం కూడా భిన్నంగా ఉంటుంది. అయితే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పూజలు నిర్వహించే పూజారులు ఇటీవల చనిపోయారు. నెలల వ్యవధిలోనే అనారోగ్యానికి గురై కన్నుమూశారు. పూజారులు ఇలా చనిపోవడం మిగతా వారికి సహజ ప్రక్రియ లాగా కనిపించినప్పటికీ.. ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మాత్రం ఏదో కీడు లాగా అనిపించింది. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే ఇటీవల బీభత్సమైన గాలి ఆ ప్రాంతంలో వచ్చింది. మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న అడవిని నేలమట్టం చేసింది. వేలాది వృక్షాలు నేలకూలాయి. ఈ ఘటన జరిగే ఒకరోజు ముందు అక్కడ ఉండే కోతులు, దుప్పులు, ఇతర అటవీ జంతువులు కేకలు వేసుకుంటూ భయపడి దూరంగా వెళ్లిపోయాయి. అవి వెళ్లిపోయిన మరుసటి రోజు అక్కడ చండ ప్రచండమైన వేగంతో గాలులు వీచాయి. వేలాది వృక్షాలు నేలకొరిగాయి. వీటిని ప్రకృతిలో జరిగే మార్పు అని శాస్త్రవేత్తలు కొట్టి పారేసినప్పటికీ.. ఏదో జరుగుతోందనే భయం మాత్రం ఇక్కడి ప్రజల్లో ఉంది.ఇక బుధవారం తెలుగు రాష్ట్రాలలో నమోదైన స్వల్ప భూకంపం మేడారం కేంద్రం గానే మొదలైంది. బుధవారం ఉదయం మేడారం గద్దె స్వల్పంగా ఊగింది. ఉదయమే అమ్మ వార్లకు పూజలు చేయడానికి ఓ మహిళ అక్కడికి వచ్చింది. ఆమె అక్కడికి చేరుకోగానే కొంత సమయం తర్వాత గద్దెలు ఊగినట్టు కనిపించింది. ఆమెలో ఆందోళన మొదలైంది. ఆ తర్వాత ఈ విషయాన్ని బయటికి వచ్చి చుట్టుపక్కల ఉన్న వాళ్లకు చెప్పింది. ఆ తర్వాత వరంగల్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఈ సంఘటనలు మొత్తం మేడారం, దాని చుట్టుపక్కల ప్రాంతాల కేంద్రంగా జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. "మొన్న పూజారులు చనిపోయారు. నిన్న భారీగా చెట్లు కూలిపోయాయి. ఇవాళ భూకంపం వచ్చింది. చూస్తుంటే ఏదో జరుగుతోంది.. పెనువిపత్తు సంభవిస్తుందా? ప్రకృతి ఏమైనా చెప్పాలి అనుకుంటున్నదా? వీటన్నింటికీ



మేడారం, దాని చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలు కేంద్రాలు కావడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల జరిగిన జాతరలో అమ్మవార్లకు ఏమైనా తక్కువ జరిగిందా? జాతర నిర్వహణలో ఏదైనా అపచారం చోటు చేసుకుందా?" అనే అనుమానాలు మేడారం వాసుల్లో వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఇవన్నీ ప్రకృతిలో సంభవించే మార్పులేనని, వీటికి విపరీతార్థాలు తీయొద్దని శాస్త్రవేత్తలు అంటున్నారు. మూఢనమ్మకాలను వ్యాప్తి చేయొద్దని సూచిస్తున్నారు.

భయం..భయం

మేడారం కేంద్రంగా భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం సంచలనం కలిగిస్తోంది. భూ ప్రకంపనల వల్ల పెద్దగా నష్టం చోటు చేసుకోకపోయినప్పటికీ శాస్త్రవేత్తలు అధ్యయనంలో సరికొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి.. భూమికి ఐదు నుంచి 40 కిలోమీటర్ల లోతులో తక్కువ వ్యవధిలో భూ ప్రకంపనలు రావడంతో భూకంపం తీవ్రత స్వల్పంగా ఉందట. ఒకవేళ ఇది గనుక భూమికి 10 కిలోమీటర్ల లోతులో గనుక వచ్చి ఉంటే ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండేదట. 35 కిలోమీటర్ల లోతులో భూ ప్రకంపనలు చోటు చేసుకోవడంతో ఉపరితలం పైన స్వల్పంగానే ప్రకంపనలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.తెలంగాణలో మేడారం కేంద్రంగా బుధవారం ఉదయం భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం సంచలనం కలిగించింది. అయితే ఇక్కడ మాత్రమే ఎందుకు భూ ప్రకంపనలు వచ్చాయనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతోంది. భూమి అనేది అనేక పొరలతో నిర్మితమై ఉంటుంది. ఈ పొరలు కదిలినప్పుడు మాత్రమే భూ ప్రకంపనలు చోటుచేసుకుంటాయి. జియాలాజికల్ సైంటిస్టుల అభిప్రాయం ప్రకారం భూమి ఉపరితలం కింద ఒక స్థానం ఉంటుంది. దానిని భూకంప కేంద్రం అంటారు. భూకంపం తీవ్రంగా వస్తే.. దాని ప్రభావం చాలా దూరం వరకు ఉంటుంది. ఉదాహరణకు 0.5 నుంచి 5.9 వరకు రిక్టర్ స్కేల్ పై నమోదైతే దానిని జియోలాజికల్ పరిభాషలో స్వల్ప భూకంపం అంటారు.. అప్పుడు భూమి కంపించిన తీరుకు ఇంట్లో ఉన్న ఫర్నిచర్ కింద పడిపోతుంది. ఒకవేళ అది 7 నుంచి 7.9 గా నమోదైతే భవనాలు నిట్ట నిలువునా కూలిపోతాయి. దారుణమైన పరిస్థితులు సంభవిస్తాయి.తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలో మేడారం కేంద్రంగా బుధవారం ఏర్పడిన భూకంపం తీవ్రత 05.0 మాత్రమే. ఇది కూడా కొన్ని సెకన్ల వ్యవధిలోనే భూమి కంపించింది. ఈ స్థాయిలో భూకంపం 1969 లో ప్రసిద్ధ రామక్షేత్రం భద్రాచలంలో చోటుచేసుకుంది. ఇన్ని సంవత్సరాల అనంతరం భూకంపం రావడం ఇదే తొలిసారి.. అయితే మేడారం కేంద్రంగా భూకంపం రావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. నది ప్రవహించే చోట భూ ప్రకంపనలు వస్తాయి. ఎందుకంటే నది ప్రవాహం దాటికి భూమి లోపల పగులు ఏర్పడుతుంటాయట. అందువల్ల లోపలి పొరల్లో సర్దుబాటు జరుగుతుందట.. మేడారం ప్రాంతంలో భూకంపం రావడానికి కారణం ఇదేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే నదీ పరివాహక ప్రాంతాలు, బొగ్గు గనులు ఉండే ప్రాంతాలలో భూకంపం రావడానికి అవకాశం ఉండదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.. అయితే భూపాలపల్లి జిల్లా పరిధిలో బొగ్గు తవ్వకాలు విపరీతంగా జరుగుతున్నాయి. ములుగు లోను మట్టి తవ్వకాలు విస్తారంగా జరుగుతున్నాయి. అందువల్లే భూమి పొరల్లో సర్దుబాట్లు జరుగుతున్నాయి. బుధవారం అలాంటి సర్దుబాట్ల వల్లనే భూకంప తరంగాలు వేగంగా వ్యాపించాయని శాస్త్రవేత్తలు అంటున్నారు.. ఇక భూ ప్రకంపనలను సిస్మోగ్రాఫ్ అనే యంత్రం ద్వారా నమోదు చేస్తారు. దేశంలో నాలుగు సిస్మోక్ జోన్లు ఉన్నాయి. ఇందులో తెలంగాణ జోన్ -2 లో ఉంది. అయితే ఈ ప్రాంతంలో అత్యల్పంగానే భూకంపాలు వస్తాయట

# అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ -నేడు ఆయన వర్ధంతి

భీంరావ్ రాంజీ అంబేద్కర్ "బాబాసాహెబ్" అని ప్రసిద్ధి పొందారు. ధర్మశాస్త్రపండితుడిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా, రాజకీయ నాయకునిగా, స్వంతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి గా, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకునిగా, వృత్తి రీత్యా న్యాయవాదిగా,అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాడిన యోధునిగా భారతదేశానికి సేవాలందిచారు అంబెడ్కర్. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 సంవత్సరం ఏప్రిల్ 14 నాడు అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరమైన మహోం అను ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్పాల్ మరియు భీమాబాయ్ దంపతుల 14 వ మరియు చివరి సంతానంగా జన్మించాడు. అతని కుటుంబం ఆధునిక మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణం (మందనగడ్ తాలూకాలో) వారు కావున మరాఠీ నేపథ్యం కలవారు. వీరు మహర్ కులానికి చెందినవారు కావున అంటరానివారిగా సామాజిక మరియు ఆర్థికఇబ్బందులకు గురి అయ్యారు. బ్రిటీష్ ఈస్ట్ భారతదేశం కంపెనీ యొక్క సైన్యం లో అంబేద్కర్ పూర్వికులు పనిచేశారు. వీరి తండ్రి భారత సేవలు మోహో సైనిక స్థావరంలో బ్రిటీష్ సైన్యంలో పనిచేశాడు. .బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురియై, బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్. లోకమాన్య బాలగంగాధర తిలక్, మహర్షి కార్వే వంటి అగ్రనాయకులు జన్మించిన మహారాష్ట్రంలోని రత్నగిరి జిల్లాలో, మందన్‌గాడ్ పట్టణానికి దగ్గరున్న అంబావాడే గ్రామంలో మెహర్ కులానికి చెందిన, రాంజీ సక్‌పాల్, భీమాబాయి దంపతుల 14వ సంతానంగా జన్మించిన వాడు అంబేద్కర్. భీమ్‌రావ్ ను తండ్రి చాలా క్రమశిక్షణతో పెంచాడు. బాల భీమ్‌రావ్ ప్రతిదినం రామాయణ, భారత, తుకారం, మోరోపంత్ ల భజన గీతాలు గానం చేసేవారు. ఆ కుటుంబం శాకాహారం మాత్రమే సేవించేది. మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్ కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నారు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలు కొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్ ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్ ను అవమానాలకు గురిచేశారు. రామ్‌జీ, సతారా వదలి పిల్లల చదువుకోసం బొంబాయి చేరారు. భీమ్‌రావ్ ఎల్ఫిన్‌స్టన్ హైస్కూల్ లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. సంస్కృతం చదువు కోవాలని ఆశించారు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివారు. 16వ ఏటనే పెద్దలు అతనికి పెళ్ళి చేశారు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గారు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపారు. విదేశంలో చదువుపూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరారు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించారు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత "ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా" అను పేరుతో ప్రచురించబడినది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చారు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్పించింది. మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి



అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహారాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించారు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-అట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. 1927లో మహద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలు లేకుండ ఉండేది,అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు: తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండడు. ' అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశారు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో తెలుస్తుంది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. అంబేద్కర్ ను సాదరంగా ఆహ్వానించాడు కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడైన బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి. ఆ ఉత్సవాలలో ప్రసంగిస్తూ అంబేద్కర్ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నారు. 1927 డిసెంబర్ 25న అంబేద్కర్ 'మనుస్మృతి'ని బహిరంగంగా కాల్చటం మరో సంచలనం కల్గించింది. ఆ విషయంగా మాట్లాడుతూ సవర్ణ హిందువుల దృష్టిని బలవంతాన ఆకర్షించడానికి అపుడపుడు అలాంటి తీవ్ర చర్యలు అవసరమవుతాయన్నారు. అంతేకాదు, మనుస్మృతి లోని అన్ని భాగాలు నిందనీయాలు కావు అన్నారు. 1931లో రెండవ రౌండ్ టేబిల్ సమావేశ సన్నాహాల సందర్భంగా అంబేద్కర్ గాంధీజీని కలుసుకున్నారు. "ఏ దేశంలో లేదా ఏ మతంలో తమను కుక్కలకన్నా, పిల్లులకన్నా హీనంగా చూస్తున్నారో అదేశాన్ని గురించి తానే విధంగాను భావించలేను అంటూ గాంధీజీ, 'ఐ హేవ్ నో హోమ్ ల్యాండ్'"అని చాటి చెప్పారు. ఆ తర్వాత రౌండుటేబుల్ సమావేశాలకు లండన్ వెళ్లారు. 1932లో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనల్ అవార్డును ప్రకటించింది. దాని ప్రకారం అస్పృశ్యులకు ప్రత్యేక స్థానాలు లభించాయి. ఎరవాడ జైలులో వున్న గాంధీజీ నిరాహారదీక్ష ప్రారంభించారు. "మహాత్ములు వస్తుంటారు. పోతుంటారు. అంటరాని వారు మాత్రం అంటరాని వారుగానే వుంటున్నారు." అన్నాడు అంబేద్కర్. కొన్ని సంవత్సరాలు అస్పృశ్యతా నివారణ కోసం దళిత జాతుల హక్కుల కోసం పోరాటం సాగించాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం రావటం, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగ అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమింపబడిన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదు, అన్నారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబర్ లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1956 అక్టోబర్ 14న నాగ్ పూర్ లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించారు. గాంధీజీతో అనేక విషయాలలో భేదించినా తాను మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయినదానినే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నారు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు వూపిరిపోసింది. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు. అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రావిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశారు.1988లో విపి సింగ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలో నిజమైన రత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తించి ఆయనకు మరణాంతరం భారతరత్న అవార్డు ప్రకటించి గౌరవించింది.

## అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కామారెడ్డి రైల్వే స్టేషన్ రూ.39.84 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి

భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధితో రూపాంతరం చెందుతుంది. ఈ దిశలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఎంపిక చేసి పునరాభివృద్ధి చేస్తున్నారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకం ఊపందుకుంది. ప్రస్తుతం పెద్ద ఎత్తున చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్న ప్రధాన పునరాభివృద్ధి పనులు కూడా ఉన్నాయి. వీటితోపాటు జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి స్టేషన్ అన్నిసౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా రూపొందించబడింది. భారత రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిచేయడం లక్ష్యంగా పెట్టుకుని ఏ.బి.ఎస్.ఎస్.విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌లలో పాట్రోనేజ్ పెంపొందించే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింది పునరాభివృద్ధికై ఎంపిక చేసిన 40 రైల్వే స్టేషన్‌లలో కామారెడ్డి స్టేషన్ ఒకటి. తెలంగాణలోని కామారెడ్డి జిల్లాకు కామారెడ్డి పట్టణం ప్రధాన జిల్లా కేంద్రం . 1896 సంవత్సరంలో 629 కి.మీ పొడవుతో హైదరాబాద్ నుండి మన్మాడ్ జంక్షన్ రైలు మార్గం ప్రారంభించబడింది. ఇది దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఉంది. ఇది పూర్వం నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్.) మరియు గోదావరి వ్యాలీ రైల్వేలచే నిర్మించబడిన హైదరాబాద్- మన్మాడ్ రైల్వే లైన్ అని పిలువబడింది. సికింద్రాబాద్-మన్మాడ్ తెలంగాణ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్న ఒక ముఖ్యమైన రైలు మార్గం. సికింద్రాబాద్-మన్మాడ్ రైలు మార్గం కామారెడ్డిని కలుపుతూ భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులను మరియు ప్రయాణీకులకు రవాణా సేవలను అందించే ప్రధానమైన వనరు . అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలు : కామారెడ్డి రైల్వే స్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలో నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి.-4)గా వర్గీకరించబడింది. కాచిగూడ - ముదే?డ్ మార్గంలోనున్న ఈ స్టేషన్ కామారెడ్డి మరియు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రయాణికులకు సేవలను అందిస్తుంది. ఈ స్టేషన్‌లో సికింద్రాబాద్, నాగర్‌సోల్, ముంబై, నాందేడ్, తిరుపతి, బెంగళూరు మొదలైన అనేక దిశలలో ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లు కూడా ఆగుతాయి.

## సినిమా





# సారా టెండూల్కర్‌పై బాధ్యత




సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అక్టోబర్‌లో 27 ఏళ్లు పూర్తి చేసుకుంది. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌కు భారీ సంఖ్యలో అభిమానులు ఉన్నారు. సచిన్ టెండూల్కర్ తన లాభాపేక్షలేని సంస్థకు కుమార్తె సారాను డైరెక్టర్‌గా నియమించినట్లు బుధవారం తెలిపారు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అక్టోబర్‌లో 27 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇంతలోనే శుభవార్త చెప్పారు సచిన్. నా కుమార్తె సారా టెండూల్కర్ ఎస్.టి.ఎఫ్ ఇండియాలో డైరెక్టర్‌గా చేరినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను.. అని టెండూల్కర్ సోషల్ మీడియా పోస్ట్‌లో సారా పిల్లలతో ఉన్న ఫోటోలను షేర్ చేసారు. అక్టోబర్‌లో 27 ఏళ్లు నిండిన సారా టెండూల్కర్ యూనివర్సిటీ ఆఫ్ కాలేజ్ లండన్ నుండి క్లినికల్ అండ్ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. క్రీడలు, ఆరోగ్య సంరక్షణ, విద్య ద్వారా భారతదేశాన్ని శక్తివంతం చేయడానికి ఈ ప్రయాణాన్ని ప్రారంభించారు-అని ఆమె తండ్రి చెప్పారు. అహో ఆషు.. గ్లామర్ సెగలు మామూలుగా లేవు ఈ సంవత్సరం దీపావళిని సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్ బృందంతో సెలబ్రేట్ చేసుకున్నారు.. దిగ్గజ క్రికెటర్ , అతని భార్య, శిశువైద్యురాలు, పరోపకారి అయిన అంజలి టెండూల్కర్ సెప్టెంబర్ 2019లో సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఇది పిల్లలకు మంచి అవకాశాలను అందించడానికి పని చేస్తుంది

# కీర్తి సురేష్ పెళ్లి
## సేమ్ టు సేమ్ సమంత పెళ్లి..!



మహానటి ఫేం కీర్తి సురేష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా బిజీగా ఉన్న సమయంలోనే ఈమె పెళ్లికి రెడీ కావడం చర్చనీయాంశంగా మారింది. మహానటి ఫేం కీర్తి సురేష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా బిజీగా ఉన్న సమయంలోనే ఈమె పెళ్లికి రెడీ కావడం చర్చనీయాంశంగా మారింది. గత రెండు మూడు సంవత్సరాలుగా కీర్తి సురేష్ పెళ్లి గురించి వార్తలు వస్తూనే ఉన్నాయి. ఆ సమయంలో కీర్తి సురేష్‌తో పాటు ఆమె కుటుంబ సభ్యులు పెళ్లి వార్తలను కొట్టి పారేస్తూ వచ్చారు. కానీ ఈసారి మాత్రం కీర్తి సురేష్ స్వయంగా తన పెళ్లి గురించి చెప్పింది. ఇటీవల తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వెళ్లిన సమయంలో మీడియా వారితో మాట్లాడుతూ పెళ్లి విషయమై అధికారికంగా ప్రకటన చేయడం జరిగింది. అహో ఆషు.. గ్లామర్ సెగలు మామూలుగా లేవు డిసెంబర్‌లో తన వివాహం గోవాలో జరగబోతుందని అధికారికంగా ప్రకటించింది. గోవాలో పెళ్లి ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. కీర్తి సురేష్ హిందువు కాగా, ఆమె పెళ్లి చేసుకోబోతున్న ఆంటోనీ క్రిస్టియన్ కావడంతో రెండు మతాల పద్దతుల్లో వివాహం జరగబోతుంది. ఈ విషయాన్ని స్వయంగా ఆమె కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈమధ్య కాలంలో చాలా మంది సెలబ్రెటీలు హిందూ, క్రిస్టియన్ సాంప్రదాయాల ప్రకారం పెళ్లి చేసుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. గతంలో నాగ చైతన్య, సమంతల వివాహం సైతం అలాగే జరిగింది. సంక్రాంతి సినిమాలు సిద్ధమేనా.. ఎంతవరకు వచ్చాయి? 2017లో నాగ చైతన్య, సమంతల వివాహం గోవాలో హిందూ, క్రిస్టియన్ సాంప్రదాయాల ప్రకారం జరిగిన విషయం అందరికీ తెలిసిందే.

# సాధించాడురా పుష్ప గాడు పాజిటివ్ టాక్ తో వైల్డ్ ఫైర్




హైదరాబాద్, డిసెంబర్ 5, నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ పాత్రలో నటించగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "పుష్ప 2" ఇండియా వైడ్ వైల్డ్ ఫైర్ క్రియేట్ చేసిన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. "బాహుబలి 2" తర్వాత ఆస్థాయి ఆసక్తి రేకెత్తించిన సీక్వెల్ కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. మరి ఆ అంచనాలను సుకుమార్ ఽ అల్లు అర్జున్ కలిసి అందుకోగలిగారా? సినిమా ఆడియన్స్ ను ఏమేరకు అలరించింది? ఎర్ర చందనం స్మగ్లింగ్ గ్రూప్ సిండికేట్ కు లీడర్ గా మారిన పుష్పరాజ్ పంతానికి పోయి షెకావత్ (ఫహాద్ ఫాజిల్)తో మాత్రం ఏదో ఒక విధంగా ఢీ కొడుతూనే ఉంటాడు.ఓ రోజు ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్లగా.. అక్కడ స్మగ్లర్ తో ఫోటో దిగితే పరువు పోతుంది అని భావించిన ముఖ్యమంత్రి పుష్పరాజ్ ను మాటలతో అవమానిస్తాడు.దాంతో మరోసారి పుష్పరాజ్ ఈగో దెబ్బ తింటుంది. దాంతో ఓ కటువైన నిర్ణయం తీసుకుంటాడు పుష్పరాజ్.పుష్ప తీసుకున్న ఆ నిర్ణయం ఏమిటి? దాని కారణంగా ఎదుర్కొన్న సమస్యలేమిటి? షెకావత్ ను ఎలా ఎదుర్కొన్నాడు? తన జన్మ హక్కైన ఇంటి పేరును ఎలా సాధించుకున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానమే "పుష్ప 2" కథాంశం.

నటీనటుల పనితీరు:

అల్లు అర్జున్ నటుడిగా "పుష్ప"తోనే నేషనల్ అవార్డ్ అందుకున్నాడు కానీ.. నిజానికి "పుష్ప 2"లో నటనకి ఇంకా పెద్ద అవార్డ్ ఇవ్వాలి. పుష్పరాజ్ పాత్రలోని కసి, ఆ పాత్ర తాలుకు స్వభావాన్ని పుణికిపుచ్చుకొన్నట్లుగా పూనకంతో ఊగిపోయాడు అల్లు అర్జున్ ముఖ్యంగా జాతర సీక్వెన్స్ లో కన్నీరు పెట్టుకుంటూ "నాకు ఆడబిడ్డ పుట్టాలని కోరుకున్నాను" అనే సీన్ లో అల్లు అర్జున్ లోని పూర్తిస్థాయి నటుడు బయటపడ్డాడు. ఇక అదే జాతర సీక్వెన్స్ లో వచ్చే అమ్మోరు తల్లి పాట మరియు ఓల్డ్ ఫోర్ట్ సీక్వెన్స్ లో అల్లు అర్జున్ రుద్రతాండవడం అనేది కొన్నేళ్లపాటు చెప్పుకొనే స్థాయిలో ఉందినటుడిగా అల్లు అర్జున్ ని మరో స్థాయికి తీసుకెళ్ళే చిత్రమిది. ముఖ్యంగా బీహార్ మార్కెట్ లో బన్నీకి తిరుగులేని స్టార్ డమ్ క్రియేట్ చేయడమే కాక నార్త్ లో బన్నీకి చిరకాలం గుర్తుండిపోయే పేరు తీసుకొస్తుంది ఈ చిత్రం. సినిమా మొత్తం పుష్పరాజ్ గాడి కసి కనిపిస్తుంది, ఆ కసితోనే ప్రేక్షకుడు సినిమా చూస్తుంటాడు. ఒక నటుడిగా అల్లు అర్జున్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ కి ఇదే నిదర్శనం.సాధారణంగా ఈ తరహా మాస్ ఎంటర్టైనర్స్ లో హీరోయిన్స్ కి పాటలు మినహా పెద్ద రోల్ ఏమీ ఉండదు. కానీ.. ఈ చిత్రంలో రష్మిక పోషించిన శ్రీవల్లి పాత్ర చేసే మోటు సరసం కాస్త ఇబ్బందిపెట్టినా.. భర్తను ఒక్క మాట అన్నా ఊరుకోని సగటు గృహిణిగా ఆమె పాత్ర స్వభావం కానీ, రష్మిక నటన కానీ ఆడియన్స్ ను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇక పీలింగ్స్ పాటలో రష్మిక ఊరమాస్ డ్యాన్స్ స్టెప్స్ కి బాల్కనీ ఆడియన్స్ కూడా ఊగాల్సిందే.ఫహాద్ ఫాజిల్ కి ఈసారి కాస్త స్క్రీన్ టైమ్ ఎక్కువ లభించింది. అయితే.. అతడి క్యాలిబర్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేదు అనిపిస్తుంది. స్విమింగ్ పూల్ సీన్ ఽ వైల్డ్ ఫైరు సీక్వెన్స్ లో అతడ్ని మరీ కమెడియన్ లా చూపించేయడంతో.. పుష్పరాజ్ గాడ్ని బలంగా ఢీకొనే ప్రతినాయకుడు లేకుండాపోయాడు.ఫస్ట్ పార్ట్ లో చాలా పవర్ ఫుల్ గా చూపించిన సునీల్ ను సెకండ్ పార్ట్ లో కమెడియన్ చేసేశారు.రావు రమేష్ మరోసారి తన సత్తాను ఘనంగా చాటుకున్నాడు. పోలీస్ స్టేషన్ సీన్ లో అతడి పెక్యులియర్ యాక్టింగ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.జగపతిబాబు పాత్రను పూర్తిగా పరిచయం చేయలేదు కానీ.. అసలు మెయిన్ విలన్ కోగటం వీరప్రతాప్ పాత్ర అని మాత్రం అర్థమవుతుంది. ఈ వీరప్రతాప్ ఏం చేస్తాడు అనేది తెలియాలంటే మూడో భాగం కోసం వెయిట్ చేయాలన్నమాట.ఇక అజయ్ మొదట్లో కోపిష్టి అన్నయ్యగా మాత్రమే కనిపించినా.. చివర్లో పండించే సెంటిమెంట్ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది.తారక్ పొన్నప్ప పాత్ర చిన్నదే కానీ.. దాని ఇంపాక్ట్ మాత్రం గట్టిగా ఉంది. ఇక శ్రీలీల స్పెషల్ సాంగ్ లో కైపెక్కించే డ్యాన్స్ మూమెంట్స్ తో కుర్రకారును కళ్లు తిప్పుకోనివ్వకుండా చేసింది.

సాంకేతికవర్గం పనితీరు: "

పుష్ప" సమస్య మొదటి నుంచి పోలీస్ ఆఫీసర్ షెకావత్ కాదు, సిండికేట్ హెడ్ మంగళం సీను కాదు, అతడి భార్య దాక్షాయణి అంతకన్నా కాదు. పుష్ప గాడి అసలు సమస్య తన సవతి సోదరుడు మోహన్ రాజ్ (అజయ్) తన నుంచి లాక్కున్న ఇంటిపేరు. ఈ సమస్యను సుకుమార్ ఎలా డీల్ చేస్తాడు అనేదే అన్నిటికంటే ఆసక్తికరమైన విషయం. అక్కడే సుకుమార్ తన మార్క్ ను చూపించుకున్నాడు. జాతర సీక్వెన్స్ లో పుష్పరాజ్ కి ఇంటిపేరు అనేది ఎంత ముఖ్యమో, అది లేకపోవడం వల్ల ఎంత బాధపడుతున్నాడు అనేది ఎస్టాబ్లిష్ చేసి.. ఫోర్ట్ ఫైట్ అనంతరం దానికి సమాధానం చెప్పిన విధానం సినిమాకి మెయిన్ హైలైట్. ముఖ్యంగా ఓ బడా మాస్ హీరో చేత కన్నీళ్లు పెట్టుకునేలా చేయడం, ఆ బాధను ఆడియన్స్ కూడా అనుభవించేలా చేయగల డ్రామాను క్రియేట్ చేయడంలో దర్శకుడిగా, రచయితగా సుకుమార్ ఘన విజయం సాధించాడు. ఎప్పుడైతే తెర మీద "ముల్లేటి పుష్పరాజ్" అని కనిపిస్తుందో.. ప్రతి ఒక్క ప్రేక్షకుడు "సాధించాడురా పుష్ప గాడు" అనుకుని తీరతాడు.ఇంతకంటే విజయం ఒక దర్శకుడికి ఉండదు. ఇక పుష్ప వెర్సెస్ షెకావత్ సీన్ ను ఎగ్జిక్యూట్ చేసిన విధానం, ఎర్ర చందనం స్మగ్లింగ్ ను డీల్ చేసిన విధానం సుకుమార్ బ్రిలియన్స్ కు పరాకష్టగా నిలుస్తాయి. అయితే.. ఓవరాల్ గా చూసుకుంటే మాత్రం సుకుమార్ లోని దర్శకుడి కంటే రచయితకే ఎక్కువ మార్కులు వేయాలి. "ఇంటిపేరు" సీక్వెన్స్ ను అంతబాగా రాశాడు మరి. దర్శకుడిగా ఎక్కడ మార్కులు తగ్గుతాయంటే.. "సూసేకి" పాటను ప్లేస్ చేసిన విధానం, అసలు జపాన్ ఎందుకు వెళ్ళాడో కనీసం క్లూ ఇవ్వకుండా ముగించడం, పార్ట్ 3 కి మంచి హింట్ ఇచ్చినా.. ఆడియన్స్ ను హుక్ చేసే స్థాయి డీటెయిల్ లేకపోవడం వంటివి కారణాలుగా చెప్పవచ్చు. అయితే.. ఈ లాజిక్కులు పక్కన పెట్టేస్తే "పుష్పరాజ్" గాడి ర్యాపేజ్ ను మాస్ ఆడియన్స్ ను ఓ రేంజ్ లో ఎంజాయ్ చేస్తారు.కుబా సినిమాటోగ్రఫీ వర్క్ క్రేజీ అని చెప్పాలి. ఫోర్ట్ ఫైట్ సీక్వెన్స్ ఽ సెకండాఫ్ మొదట్లో వచ్చే లారీ ఛేజింగ్ సీక్వెన్స్ ను భలే ఎగ్జిక్యూట్ చేశాడు. ఫైట్స్ సీన్స్ విషయంలో డ్రాగన్ ప్రకాష్ ను కూడా మెచ్చుకోవాలి. లాజిక్స్ ను ఆడియన్స్ కన్సిడర్ చేయకుండా చేతులు, కాళ్లు కట్టేసినా పుష్ప చేసే మారణహోమాన్ని మాస్ ఆడియన్స్ అద్భుతంగా ఎంజాయ్ చేస్తారు.ప్రొడక్షన్ డిజైన్ ఽ ఆర్ట్ డిపార్ట్మెంట్ వర్క్ బాగుంది. సుకుమార్ లోని రచయిత ఎడిటర్ కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేదని అర్థమవుతుంది.దేవిశ్రీప్రసాద్ పాటలు ఆల్రెడీ బ్లాక్ బస్టర్ కాగా, నేపథ్య సంగీతంతో తన సత్తా చాటుకున్నాడు. అలాగే.. అడిషనల్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించిన సామ్ సి.ఎస్ కూడా జాతర సీక్వెన్స్ కు ఇచ్చిన బిజీయం మూడ్ ను భలే ఎలివేట్ చేసింది.నిర్మాతలు సుకుమార్ ను బలంగా నమ్మి ఎంత కావాలంటే అంత ఖర్చు చేశారు. కొన్ని చోట్ల అవసరమైన దానికంటే ఎక్కువ ఖర్చే కనిపిస్తుంది. అయితే.. వాళ్ల కష్టానికి ప్రతిఫలం కలెక్షన్స్ రూపంలో రెండు వారాల్లో వచ్చేస్తుంది అనుకోండి.విశ్లేషణ: అల్లు అర్జున్ లోని నటుడ్ని పూర్తిస్థాయిలో పరిచయం చేసిన ఘనత సుకుమార్ కే దక్కుతుంది. ఆ నట విశ్వరూపం చూడడం కోసమే "పుష్ప 2"నీ థియేటర్లలో ఓ రెండుమూడు సార్లయినా చూడొచ్చు. ఇక సుకుమార్ మార్క్ ఎమోషన్స్ ఽ ఎలివేషన్స్ అన్నీ బోనస్ అన్నమాట. పుష్ప గాడి మాస్ థియేటర్లలో కనీసం నాలుగు వారాల పాటు రచ్చ చేయడం ఖాయం. ముఖ్యంగా నార్త్ మార్కెట్లో ఈ సినిమా క్రియేట్ చేసే సెన్సేషన్ మాములుగా ఉండదు.పార్ట్ 3 ది ర్యాపేంజ్ ను కూడా అఫీషియల్ గా అనౌన్స్ చేసారు కాబట్టి, ఆ సినిమా ఎప్పుడొచ్చినా సరికొత్త ఇండియన్ రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయం. ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ బ్రాండ్ అనేది మరో స్థాయికి వెళ్ళిపోవడం ఖాయం. ఇక సినిమా కలెక్షన్స్ ఏమిటి అనేది చిత్రబృందం విడుదల చేసే పోస్టర్లు చూసి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉంటాం.అయితే.. "పుష్ప2" అనే సినిమా మాత్రం కలెక్షన్స్ కు అతీతం. ఎందుకంటే.. ఈ సినిమాకి రావాల్సింది కలెక్షన్స్ మాత్రమే కాదు.. నటుడిగా అల్లు అర్జున్ కి రెస్పెక్ట్ ఽ రచయితగా సుకుమార్ శైలికి ప్రఖ్యాతులు.

# అస్సాంలో గొడ్డు మాంసం నిషేధం




అస్సాం : గొడ్డు మాంసం తినడాన్ని నిషేధిస్తున్నట్లు అస్సాంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. ముస్లిం ఓటర్లను ప్రభావితం చేసేందుకు రాజకీయ పార్టీలు గొడ్డు మాంసం పంపిణీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా, ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్‌ల ప్రకటనలను విశ్లేషించిన తర్వాత తమ మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఈ ప్రకటనతో హెూటళ్లు, రెస్టారెంట్లు, పండుగలు మరియు కమ్యూనిటీ కార్యక్రమాలలో గొడ్డు మాంసం తినడం నిషేధించబడింది. మతపరమైన, సామాజిక, ఇతర ప్రజా కార్యక్రమాలలో గొడ్డు మాంసం వడ్డించబడదని తెలిపారు. అస్సాం పశుసంరక్షణ చట్టం 2021ని బలోపేతం చేయడానికి ఈ నిబంధన జోడించబడుతుందని ఆయన చెప్పారు. గొడ్డు మాంసం వినియోగాన్ని నిషేధించే రాష్ట్ర క్యాబినెట్ చర్యను ఎమ్మెల్యే, మైనారిటీ ఆధారిత ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి హఫీజ్ రఫీకుల్ ఇస్లాం వ్యతిరేకించారు. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రజలు ఏమి తినాలో లేదా ఏమి ధరించాలో కేబినెట్ నిర్ణయించకూడదని అన్నారు. గొడ్డు మాంసం విషయంలో బీజేపీకి పొంతన లేకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. గోవా లేదా ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి గోమాంసాన్ని నిషేధించలేదని, అస్సాంలో ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఈ నిర్ణయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు.

# రైల్వేను ప్రయివేటీకరించొద్దు



న్యూఢిల్లీ: లోక్‌సభలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రవేశపెట్టిన రైల్వే సవరణ బిల్లుపై చర్చ పూర్తయ్యింది. బిల్లుపై జరిగిన చర్చలో రైల్వేలను ప్రైవేటీకరణకు దూరంగా ఉంచాలని ప్రతిపక్ష ఎంపిలు కోరారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపి నీరజ్ మౌర్య రైల్వేలను ప్రైవేటీకరణ చేతుల నుండి దూరంగా ఉంచాలన్న అభ్యర్థనను పునరుద్ఘాటించారు. దేశానికి రైల్వే జీవనాధారమని, రైల్వే బోర్డు నిర్ణయాధికారంలో స్వతంత్రంగా ఉండేందుకు అనుమతించాలని అన్నారు. చలికాలంలో పొగమంచు కారణంగా ప్రయాణంలో జాప్యానికి సంబంధించిన సమస్యలను లేవనెత్తారు. కోవిడ్ సమయంలో అనేక రైళ్లు రద్దు చేశారని, వాటిలో చాలా వరకు పునఃప్రారంభించలేదని తెలిపారు. రైల్వే బోర్డు నిర్ణయాలపై ప్రభుత్వం జోక్యం కొనసాగిస్తుందా? అని శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్ ప్రశ్నించారు. రైల్వే ప్రాజెక్టులకు భూసేకరణలో నిర్వాసితులకు పునరావాసం ఇంకా అందించలేదని అన్నారు. ప్రభుత్వం ఖాళీల భర్తీకి ప్రాధాన్యతనివ్వాలని సిపిఎం ఎంపి అమ్రారామ్ కోరారు. ప్రస్తుతం జరుగుతున్నట్లుగానే రైల్వే ఉద్యోగులపై పనిభారం పడకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. లోకో పైలెట్‌లు, టికెట్ కలెక్టర్ (టిసి), టికెట్ ఎగ్జామినర్లు (టిఇ) సహా రైల్వేలోని ఉద్యోగులకు విశ్రాంతి, పనికోసం సరైన సమయం కల్పించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ప్రాజెక్టులు, మరమ్మతు పనులు పూర్తి కావడానికి నిర్ణీత తేదీ లేకుండా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రైల్వే బోర్డులో షెడ్యూల్డ్ కులాలు, తెగల సభ్యులను చేర్చాలని సేలంపూర్ ఎంపి రామశంకర్ రాజ్‌భర్ కోరారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా మన్మోహన్ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆయనతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు ఇతర సిట్టింగ్ జడ్జీల సమక్షంలో సుప్రీంకోర్టులో ఈ వేడుక జరిగింది. జస్టిస్ మన్మోహన్ ప్రమాణస్వీకారంతో .. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరింది. 1962 , డిసెంబర్ 17 జన్మించిన జస్టిస్ మన్మోహన్ 1987లో ఢిల్లీ క్యాంపస్ లా సెంటర్ నుండి ఎల్ ఎల్ బి పూర్తి చేశారు. అదే ఏడాది సుప్రీంకోర్టు, ఢిల్లీ హై కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2003లో సీనియర్ న్యాయవాదిగా నియమితులైన ఆయన 2008లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2009లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2023లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, 2024లో ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ మన్మోహన్‌ను అత్యున్నత న్యాయస్థానానికి సిఫారసు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 3న కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

# షిండేశకం ముగిసింది..



ముంబయి : మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండేపై శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ గురువారం విరుచుకుపడ్డారు. షిండే శకం ముగిసిందని, ఆయన మళ్లీ ఇక ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. మహాయుతి కూటమి బుధవారం దేవేంద్ర ఫడ్నవీస్‌ను తదుపరి ముఖ్యమంత్రిగా, షిండేను ఉప ముఖ్యమంత్రిగా ప్రకటన విడుదల చేసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. షిండేను బిజెపి పావులా వాడుకుందని, ఇప్పుడు పక్కకు విసిరేసిందని సంజయ్ రౌత్ ఎద్దేవా చేశారు. షిండే శకం ముగిసిపోయి రెండేళ్లు అయ్యిందని, ఇప్పుడిక ఆయన అవసరం బిజెపికి లేదని అన్నారు. షిండే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరని చెప్పారు. అవసరమైతే షిండే పార్టీని కూడా బిజెపి విచ్ఛిన్నం చేయగలదని.. ఇది ప్రధాని మోడీ రాజకీయ పంథా అని అన్నారు. స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమౌతుందని అన్నారు. ఇవాళ కాకపోతే తర్వాతైనా బయటికి వస్తుందని చెప్పుకొచ్చారు.

# పాలస్తీనా నుంచి ఇజ్రాయిల్ వైదొలగాల్సిందే




న్యూయార్క్ : తూర్పు జెరూసలేం సహా 1967 నుండి తన ఆక్రమణలో ఉన్న పాలస్తీనా భూభాగం నుండి ఇజ్రాయిల్ వైదొలగాల్సిందేనన్న డిమాండ్‌ను భారత్ సమర్థించింది. దీనికి సంబంధించి ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి మన దేశం అనుకూలంగా ఓటేసింది. ఈ ఓటింగ్ మంగళవారం జరిగింది. ఇజ్రాయిల్-పాలస్తీనా మధ్య జరుగుతున్న ఘర్షణలపై అంతర్జాతీయంగా జరుగుతున్న చర్చలో భాగంగానే ఐరాస జనరల్ అసెంబ్లీలో ఓటింగ్ నిర్వహించారు. 'పాలస్తీనా అంశానికి శాంతియుత పరిష్కారం' అనే శీర్షికతో రూపొందించిన ఈ తీర్మానాన్ని సెనెగల్ ప్రతిపాదించగా అత్యధికంగా సభ్య దేశాలు మద్దతు తెలిపాయి. పాలస్తీనా నుండి ఇజ్రాయిల్ వైదొలగాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భారత్ సహా 157 దేశాలు ఆమోదించాయి. తీర్మానాన్ని కేవలం ఎనిమిది దేశాలు.. ఇజ్రాయిల్, అమెరికా, మైక్రోనేషియా, న్యూరూ, పాలవ్, పపువా న్యూ గునియా, అర్జెంటీనా, హంగరీ మాత్రమే వ్యతిరేకించాయి. కామెరూన్, చెచియా, ఈక్వెడార్, జార్జియా, పరాగ్వే, ఉక్రెయిన్, ఉరుగ్వే సహా పలు దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ తీర్మానాన్ని భారత్ బలపరచడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పాలస్తీనా విషయంలో దీర్ఘకాలంగా దేశం అనుసరిస్తూ వస్తున్న వైఖరిని ఇది ప్రతిబింబిస్తోంది. ఒకప్పటి మాండెటరీ పాలస్తీనా (1920-1948 మధ్యకాలంలో మనుగడలో ఉన్న భౌగోళిక రాజకీయ ప్రదేశం) భూభాగంలో రెండు దేశాలను ఏర్పాటు చేసి, తద్వారా ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణను నివారించడానికి ఉద్దేశించిన పరిష్కారానికి భారత్ ఎప్పటి నుండో మద్దతు ఇస్తోంది. మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు కట్టుబడి ఉన్నామని ఈ ఓటింగ్ ద్వారా భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయిల్ దురాక్రమణను అంతం చేసి, స్వతంత్ర పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేయాలన్న ఐరాస పిలుపుతో ఏకీభవించింది.

# చైనా సెమీ కండక్టర్ పరిశ్రమపై అమెరికా ఆంక్షలు

వాషింగ్టన్: చైనా సెమీ కండక్టర్ పరిశ్రమను లక్ష్యంగా చేసుకుంటూ అమెరికా కొత్త ఆంక్షలు విధించింది. చిప్‌లను తయారుచేసే నారా టెక్నాలజీ గ్రూప్‌తో సహా 140 కంపెనీలకు ఎగుమతులను నిలిపి వేసింది. చిప్ సామాగ్రి, సాఫ్ట్‌వేర్ తది తరాలపై ఆంక్షలతో పాటూ పలు చర్యలు కూడా తీసుకుంది. ఆ పరిశ్రమను అణచివేసే లక్ష్యంతో ఇలా అమెరికా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడమనేది గత మూడేళ్లలో ఇది మూడోసారి. అడ్వాన్స్‌డ్ నోడ్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌లను తయారుచేసేందుకు అవసర మయ్యే సెమీ కండక్టర్ తయారీ పరికరాలపై కొత్త నియంత్రణలు తీసుకువచ్చారు. అలాగే ఈ సర్క్యూట్‌లను తయారుచేసే లేదా అభివృద్ధిపరిచే సాఫ్ట్‌వేర్ సాధనాలపై కూడా కొత్త నియంత్రణలు విధించారు. సెమీ కండక్టర్ ఫాబ్రికేషన్ ప్లాంట్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలతో సహా మొత్తంగా 140 కంపెనీలు అమెరికా వాణిజ్య శాఖ జాబితాలో వున్నాయి. ఇవన్నీ కూడా చైనా అధునాతన చిప్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు బీజింగ్ తరపున పనిచేస్తాయి. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో అమెరికా, జపాన్, డచ్ తయారీ సంస్థలు రూపొందించే చిప్ తయారీ పరికరాలు చైనాలోని చిప్ ప్లాంట్‌లకు ఎగుమతవకుండా దెబ్బ తీసేందుకు అమెరికా అధికారాలను విస్తరిస్తూ కొత్త నిబంధనలు తీసుకువచ్చారు. ఇజ్రాయిల్, మలేసియా, సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌ల్లో తయారయ్యే పరికరాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. జపాన్, నెదర్లాండ్స్‌ల్లో మినహాయింపు వుంటుంది. విస్తరించిన విదేశీ ప్రత్యక్ష ఉత్పత్తి నిబంధన 16 కంపెనీలకు వర్తించబడుతుంది. ఇవన్నీ కూడా చైనా చిప్ తయారీ కార్యకలాపాలకు అత్యంత కీలకమైనవి.

# బందీలను తక్షణమే విడుదల చేయాలి



న్యూయార్క్: గాజాలో హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలను తక్షణమే విడుదల చేయాలని అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్ డిమాండ్ చేశారు. తాను ప్రమాణ స్వీకారం చేసేలోగా వారిని విడుదల చేయకపోతే నరకం చూపిస్తానని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ప్రమాణం చేసే జనవరి 20వ తేదీ లోగా బందీలను విడుదల చేయని పక్షంలో ఇక అక్కడ (మధ్య ప్రాచ్యంలో) నరకమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ఇజ్రాయిలీలను బందీలుగా చేయడానికి ఎవరైతే బాధ్యులో వారు కచ్చితంగా మిగిలిన వారికన్నా దెబ్బ తింటారన్నారు. ఈ హెచ్చరికలు చూస్తుంటే గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో ఇకపై అమెరికా మిలటరీ ప్రత్యక్ష ప్రమేయం వుంటుందా అన్న అనుమానం తలెత్తుతోంది. కానీ దీనిపై వెంటనే స్పష్టత రాలేదు. ఆయన అధికారం చేపట్టే సమయానికి గాజాలోకాల్పుల విరమణ జరగగలదని మిత్రపక్షాలు ఆశిస్తున్నాయి. దీనిపై వ్యాఖ్యానించడానికి ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయం తిరస్కరించింది. కానీ ట్రంప్ వ్యాఖ్యలను ఇజ్రాయి అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్ స్వాగతించారు. బందీలందరూ తిరిగి వారి ఇళ్లకు చేరే క్షణం కోసం తామంతా ఆతృతగా ఎదురుచూస్తున్నామన్నారు. అమెరికా, ఇజ్రాయిల్‌ల్లో ద్వంద్వ పౌరసత్వం కలిగిన ఒమర్ న్యూట్రా మృతి చెందాడని ఇజ్రాయిల్ ప్రభుత్వం ధృవీకరించిన గంటల వ్యవధిలోనే ట్రంప్ హెచ్చరిక వెలువడింది. ఒమర్ న్యూట్రా మృతదేహం ఇంకా హమాస్ అదుపులోనే వుందని భావిస్తున్నారు. తమ విడుదల కోసం ట్రంప్ కృషి చేయాలని అంతకు కొన్ని రోజుల ముందే హమాస్ చెరలో వున్న మరో బందీ ఎడాన్ అలెగ్జాండర్ విజ్ఞప్తి చేశారు.

# అమెరికాకు హైటెక్ మెటీరియల్స్ ఎగుమతి నిషేధం

బీజింగ్: అమెరికాకు గాలియం, జెర్మేనియం, యాంటీమోనీ మరియు కీలకమైన హైటెక్ మెటీరియల్స్ ఎగుమతులను చైనా నిషేధించింది. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం నిషేధాన్ని ప్రకటించింది. చైనా కంపెనీల కంప్యూటర్ చిప్‌ల తయారీ పరికరాలు, సాఫ్ట్‌వేర్, బ్యాండ్‌విడ్త్ మెమరీ చిప్‌లపై ఎగుమతి పరిమితులను విధించినట్లు అమెరికా ప్రకటించిన నేపథ్యంలో చైనా కొత్త నిర్ణయం తీసుకుంది. అమెరికాకు గాలియం వంటి వ్యూహాత్మక పదార్థాలను పంపేందుకు ఎగుమతిదారులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని చైనా గతంలో కోరింది. 'ఎంటిటీ జాబితా' అని పిలవబడే యుఎస్ లో కొత్తగా జాబితా చేయబడిన 140 కంపెనీలలో దాదాపు అన్నీ చైనాకు చెందినవి. జాబితాలో ఉన్న ఇతర కంపెనీలు జపాన్, దక్షిణ కొరియా మరియు సింగపూర్‌లో చైనా యాజమాన్యంలో ఉన్నాయి. పెట్టుబడిదారీ దేశాల స్వార్థ ప్రయోజనాలకు వ్యతిరేకంగా చైనా వాణిజ్య అవసరాలు, హక్కులను కాలరాసే విధానాల అమలును గట్టిగా సమర్థిస్తామని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

# అయ్యప్ప భక్త బృందానికి వీడ్కోలు





**గండీపేట మండలం ప్రజా బలం ప్రతినిధి 5 డిసెంబర్ 2024** మణికొండ మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప భక్త బృందం రాజేందర్ గురు స్వామి ఆధ్వర్యంలో స్వామివారి మండల దీక్షను సంపూర్ణం గావించి మణికొండ ఊరులో గల ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో ఐక్యతకు మారు పేరుగా భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి భజన స్తోత్రాలతో కూడిన ఇరుముడి కార్యక్రమం జరుపుకొని తదుపరి మర్రిచెట్టు కూడలి బస్ స్టాప్ వెనక గల అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్న ప్రసాద%శీ% గావించిన పిదప ఇతొచ్చిత దక్షిణతో కూడిన పులహారాలతో మండల (నలభై) మంది ఇరుముడి ధారణ గావించిన అయ్యప్ప స్వాములను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదములు గైకొని వీడ్కోలు పలికిన అందె లక్ష్మణ్ రావు మరియు ఆలస్యం నవీన్ కుమార్, మాల్యాద్రి నాయుడు, షేక్ ఆరిఫ్, బాలాజీ, భరత్ రెడ్డి తదితరులు.

# నావికాదళ దినోత్సవం సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్

## యువత క్రీడల్లో రాణించాలి మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 5:**నావికాదళ దినోత్సవం సందర్భంగా నాచారంలో మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. కబడ్డీ పోటీలలో నాచారంలోని పలు పాఠశాలలు పాల్గొన్నాయి. రెండు రోజులపాటు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలిచిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. యువత ప్రస్తుతం డ్రగ్స్ కు బానిస అవుతున్నారని దాని నుంచి బయటపడడానికి క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ గేమ్ లకు అలవాటు పడకుండా గ్రౌండ్ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నావికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్ లోకే, వీరేంద్ర, శ్యామ్, కృష్ణ కిషోర్ రెడ్డి, మధు ముది, గురు, విజయకుమార్ సింగ్, ఐ సంతోష్, సాయి చంద్, శ్రీధర్, సురేందర్, శివ, స్నేహిత్ రెడ్డి, ప్రశాంత్, ఆలేటి శ్రీకాంత్, రాజు, వివాన్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ డిసెంబర్ 05 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని నాగ సముద్రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గూడ రాజశేఖర్ విజయ దంపతుల కూతురు సహస్ర కూతురి పెళ్లికి మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరల ప్రేమ్ సాగర్ రావు 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిరుపేద కుటుంబం కావడంతో వీరికి మంచి మనసుతో మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కార్యకర్తకు అండగా నిలిచి ఈ ఆర్థిక సాయం సహాయం అందజేశారు. ఈ నగదును రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరికొండ నవీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లక్కాకుల సృజన్,మాజీ ఎంపీటీసీ కొంగల నవీన్,నాగ సముద్రం మాజీ సర్పంచ్ అన్నవెని ప్రేమల తిరుపతి, ఉప సర్పంచ్ దేవ లక్ష్మణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకుల దుర్గాప్రసాద్,మంతెన రాజేందర్ రావు, తదితరులు కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ డిసెంబర్ 05 :** లక్షెట్టిపేట మండలంలోని లక్షింపూర్ స్టేజి సమీపంలో బుధవారం రాత్రి 10: 00 గంటలకు కోల్ల వ్యాన్ ఢీకొని నంబాల గ్రామానికి చెందిన రాళ్లబండి సురేందర్ (33) సంవత్సరాల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని గురువారం ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తన బైక్ పై మంచిర్యాలలో ఉండే తన అక్క వద్దకు వెళ్తుండగా ఎదురుగా మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న కోల్ల వ్యాన్ ఢీ కొట్టగా మెడపై రక్తపు గాయమై,చేతులు, కాలు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుని తమ్ముడు సుదాకర్ పిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్సై-2 రామయ్య ప్రమాదానికి కారణమైన వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన

# మాటల గారడితో మోసం చేస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్

## మోదీ పాలనలో తగ్గిన దేశ అభివృద్ధి

## మానసికంగా 30 ఏళ్ళు వెనక్కి

## గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 05 :** మాటల గారడితో కేంద్రంలోని బీజేపీ సర్కార్ దేశ ప్రజలను మోసం చేస్తుందని,దేశ అభివృద్ధి లేకుండా పాలన చేస్తున్నారని,కులాలు, మతాల మధ్య ఘర్షణలు సృష్టించడంతో దేశ ప్రజల మానసికంగా 30 ఏళ్ళు వెనక్కి వెళ్లారని,సంక్షేమ రంగాలను పూర్తిగా విష్మరించందని గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ కోట్నాక తిరుపతి పేర్కొన్నారు. గురువారం మోడీ మోసం దేశం ఆగం పేరుతో కాంగ్రెస్ శ్రేణులు మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసనకు చేసిన అనంతరం రాస్తారొఖో నిర్వహించారు. బారీగా ట్రాపిక్ జాం కావడంతో పోలీసులు నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...గత 11 సంవత్సరాల కాలంలో బీజేపీ దేశ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు నెరవేర్చక పోగా, కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ,దేశాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని, బీజేపీ నాయకులకు, ప్రభుత్వానికి ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీజేపీ,బీఆర్ఎస్ లు లొపాయికారి ఒప్పందం చేసుకుని, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిపై చర్చకు సిద్దామా అంటూ బీజేపీ నాయకులకు సవాలు విసిరారు. రానున్న రోజుల్లో అభివృద్ధికి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు ఎలాంటి నిరసనచేసిన కౌంటర్ ఇస్తామని హెచ్చరించారు. సాద్యమైతే అభివృద్ధిలో పాలు పంచుకోవాలే తప్ప అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోబోమంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,మండల అధ్యక్షులు పింగిళి రమేష్,మున్సిపల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, తుమ్మల నరేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ చెందర్ రావు,మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్,ఆకుల రాజేంధర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, శీధర్ల తిరుపతి,మాజీ ఎంపీటీసీలు,సందెల సురేష్,కందుల మోహన్, ముత్యాల శ్రీనివాస్,తోట మోహన్,వనపర్తి రవి,సీనియర్ నాయకుడు అంకతి శ్రీనివాస్,సర్దార్ రంజీత్,సింగ్,నరేందుల సతీష్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్,మండల అధ్యక్షుడు బొప్పు సుమన్ సర్పంచ్ లు,కౌన్సిలర్ లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట పట్టణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాందేని చిన్న వేంకటేష్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04 :** లక్షెట్టిపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాందేని చిన్న వెంకటేష్ నియమితులయ్యారు. బుధవారం యూత్ కాంగ్రెస్ పోస్టులకు ఫలితాలు వచ్చాయి. అందులో యూత్ కాంగ్రెస్ లక్షెట్టిపేట మండల అధ్యక్షుడిగా బొప్పు సుమన్,మండల ఉపాధ్యక్షుడిగా పోశు కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమపై నమ్మకంతో గెలిపించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,డిసిసి అధ్యక్షురాలు కోక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,లక్షెట్టిపేట మండల నాయకులు,పట్టణ నాయకులు సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

## లక్షెట్టిపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బొప్పు సుమన్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04 :** లక్షెట్టిపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొప్పు సుమన్ నియమితులయ్యారు. బుధవారం యూత్ కాంగ్రెస్ పోస్టులకు ఫలితాలు వచ్చాయి. అందులో యూత్ కాంగ్రెస్ లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షుడిగా చిన్న వెంకటేష్,మండల ఉపాధ్యక్షుడిగా పోశు కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమపై నమ్మకంతో గెలిపించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,డిసిసి అధ్యక్షురాలు కోక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,లక్షెట్టిపేట మండల నాయకులు,పట్టణ నాయకులు సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

# ప్రతి మహిళ ఒక ఇంటర్ ప్రెన్యూర్ న్యూర్ గా మారాలి






ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 5: ప్రజా పాలనా ప్రజా విజయోత్తవలలో భాగంగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ మేడ్చల్ మల్కాజ్గిరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయిలో స్వయం సహాయ సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి ద్వారా సాధించిన ప్రగతి గురించి స్వయం సహాయక సంఘాల సమావేశా లను ఏర్పాటు చేయడము ర్యాలీ లు నిర్వహించడము జరిగినది. అలాగే మన జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో ముఖ్య మంత్రి గారిచే ఈరోజు ఇందిరా మహిళా బజార్ ఓపెనింగ్ కార్యక్రమం శిల్పారామం లో ఉన్నందున మన జిల్లానుండి 4గురు ఎంటర్ ప్రేన్యూర్, ఎస్ హెచ్ జి మెంబర్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మహిళా శక్తి లో భాగంగా మండలానికి ఒకటి చొప్పున కాంటీన్ లు, బ్యాక్ యార్డ్ పోల్ట్రీ 100మందికి, మదర్ యూనిట్ లు 3, ఎంటర్ ప్రైజస్ 1250, సంఘాలలో లేనివారిని సంఘాలలో 1700, మందిని కృత సంఘాలలోకి బొట్టు పెట్టి ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా మూసి నిర్వాహక ప్రాంతాల్లో నుండి పునరావాసం కల్పించబడిన ప్రతాప్సింగారం గ్రామపంచాయతీ నందు ఈరోజు సమావేశం ఏర్పాటుచేసి సభ్యులను కొత్త సంఘాలలోకి చేర్పించి వారికి మహిళా శక్తి కార్యక్రమాలపై అవగాహన కల్పించి వారికి కూడా ప్రభుత్వ పథకాలు మరియు బ్యాంకు లింకేజీల ద్వారా ఆర్థిక సహాయం అందించుటకు సూచించనైనది.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కలిసిన మహంతి అర్జున్



ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ డిసెంబర్ 5 :యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి నూతనంగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డిని మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు మహంతి అర్జున్ గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ మాట్లాడుతూ మన దేశ యువత భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషించాలని కోరినట్లు ఆయన తెలిపారు.



కార్వాన్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా కీర్తి రాకేష్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ ఫలితాలలో కీర్తి రాకేష్ గెలుపొందారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారికీ ధన్యవాదాలు తెలిపారు

# ప్రజ పాలన- ప్రజా విజయోత్సవాల పై ప్రత్యేక సమావేశం






ప్రజాబలం ప్రతినిధి నేర్చుకో మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 5:ప్రజ పాలన- ప్రజా విజయోత్సవాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ,డి ఏం పి స్ , ఎ ఎం పి ఎస్,అన్ని మండల సమాఖ్య ల కార్యవర్గం హాజరై గత సంవత్సర కాలంగా అమలవుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు మరియు ప్రగతి వివరాలు, భవిష్యత్తులో చేపట్టాబోయే ఏ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ %ఢ% డి ఆర్ డి ఓ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వార అమలవుతున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి, మహిళా శక్తి ద్వారా అమలవుతున్న 16 పథకాల గురించి, వడ్డీ లేని రుణాలు, లోన్ ఇన్సూరెన్స్, స్కూల్ యూనిపామ్స్, ఆప్ కమిటీ ల ద్వారా చేపట్టిన పనులు రైతు రుణమాఫీ సంబంధిత అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది.ప్రజ పాలన- ప్రజా విజయోత్సవాల పై ప్రత్యేక సమావేశం

ప్రజాబలం ప్రతినిధి నేర్చుకో మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 5:
ప్రజ పాలన- ప్రజా విజయోత్సవాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుంది .ఈ కార్యక్రమంలో
డి ఆర్ డి ఓ,డి ఏం పి స్ , ఎ ఎం పి ఎస్,అన్ని మండల సమాఖ్య ల కార్యవర్గం హాజరై గత సంవత్సర కాలంగా అమలవుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు మరియు ప్రగతి వివరాలు, భవిష్యత్తులో చేపట్టాబోయే ఏ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.
ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ %ఢ% డి ఆర్ డి ఓ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వార అమలవుతున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి, మహిళా శక్తి ద్వారా అమలవుతున్న 16 పథకాల గురించి, వడ్డీ లేని రుణాలు, లోన్ ఇన్సూరెన్స్, స్కూల్ యూనిపామ్స్, ఆప్ కమిటీ ల ద్వారా చేపట్టిన పనులు రైతు రుణమాఫీ సంబంధిత అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది.

# కుటుంబ నియంత్రణ శిబిరానికి విశేష స్పందన



జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 5తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం లో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు డిప్యూటీ, సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వావిలాల ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు మరియు ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి కోత,కుట్టులేని (ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగింది ఆపరేషన్ల అనంతరం డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న వ్యక్తులకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వారికి వివరంగా చెప్పడం జరిగింది.ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు నాయక్, సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట, శ్యాం కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సూపర్వైజర్ సదానందం ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలి : మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి



ప్రజా బలం ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 5:విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి అన్నారు. నావికాదళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ లో గెలిచిన నాచారం ఇందిరా స్కూల్ జట్టు ను పాఠశాల యాజమాన్యం అభినందించడం తో పాటు వారి తల్లిదండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ టోర్నమెంట్ లో 50 పాఠశాలలు పాల్గొన్నాయనిని, తమ పాఠశాల విద్యార్థులు అండర్ 14 తో పాటు అండర్ 17 లో టోర్నమెంట్ గెలిచారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎంత డబ్బు ఉన్నా ఆరోగ్యాన్ని కొనలేమని కోవిడ్ అందరికీ పాఠాలు నేర్పిందన్నారు. గతంలో అందరూ పాఠశాలల్లో ఎన్నో రకాల క్రీడల ప్రాక్టీస్ చేసేవారని, పెద్దలు కూడా శారీరక శ్రమతో ఎంతో ఆరోగ్యంతో ఉండేవారన్నారు. కానీ ప్రస్తుతం టి.వి., లు, వీడియో గేమ్లు, స్మార్ట్ ఫోన్ లలో గేమ్ లతో సరిపోతుందని, ఎటువంటి శారీరక శ్రమ లేనికారణంగా శారీరక దృఢత్వం లేకుండా పోతుందన్నారు.తల్లితండ్రులుగా, పిల్లలకు స్పోర్ట్స్ వల్ల కలిగే ప్రయోజనాలని తప్పక తెలుసుకోవాలన్నారు. పిల్లలని ఆటలకు దూరంగా ఉంచడమంటే వారిని అందమైనబాల్యం నుంచి దూరంగా ఉంచడమేనని అర్థం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పిఈటి ముత్యం శేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పండెంట్స్ అఫ్సర్ మోహినూద్దీన్, అన్వర్ మోహినూద్దీన్, ప్రిన్సిపాల్ షేహనాజ్ బేగం, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సంబరాలు





ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ డిసెంబర్ 05 : నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు,గురువారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...యూత్ లక్షెట్టిపేట మున్సిపాలిటీ స్థానిక ఐబిలో మున్సిపాలిటీ,మండల , దండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు గా ఎన్నికైన మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు రాందేని చిన్న వెంకటేష్, లక్షెట్టిపేట మండల యూత్ అధ్యక్షులు బోప్ప సుమన్, దండపల్లి మండల యూత్ అధ్యక్షుడు సిరికొండ నవీన్ గార్ల అధ్యక్షులుగా మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా లక్కాకుల సృజన్ గార్లకు లక్షెట్టిపేట మున్సిపాలిటీ,మండల మరియు దండేపల్లి పార్టీ నాయకులు అందరి కలిసి సన్మానం చేయడం జరిగింది.కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,కాంగ్రెస్ పార్టీ ఫోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్,రాందేని వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు,సందేల సురేష్, లక్షెట్టిపేట,దండేపల్లి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగా క్లాస్ కు రాలేదని గుంజిళ్లు ఆసుపత్రి పాలయిన విద్యార్థిని

ఏలూరు బుట్టాయిగూడెం మండలం ఇప్పలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థిని అస్వస్థతకు గురయింది. అయితే ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. యోగా క్లాసు కి రాలేదని జ్వరంతో ఉన్న విద్యార్థిని తో టీచర్లు గుంజిళ్ళు తియించారని సమాచారం. గుంజిళ్ళు కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైన బాలికను బుట్టాయిగూడెం ఆసుపత్రి చికిత్స నిమిత్తం తరలించారు. బాలిక ఇప్పుడు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతుంది. స్కూల్ లో పరిస్థితి బాగోలేదని విద్యార్థులతో మరుగుదొడ్లు , అన్నం గిన్నెలు కడిగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. మధ్యాహ్నం వండిన భోజనం రాత్రి , రాత్రి వండిన భోజనం రేపు పెడుతున్నారని విద్యార్థిని తెలిపింది. తల్లిదండ్రులకి విషయం చెపితే విద్యార్థులను కొడుతున్నారని ఆరోపించింది

